నవతెలంగాణ
1
మహబూబ్‌నగర్
మంగళవారం ఆగస్టు 13, 2024 www.navatelangana.com

పీయూ పీజీ పరీక్ష వాయిదా వేయాలి : పీయూ విద్యార్థులు



మహబూబ్‌నగర్ : పీయూ పీజీ పరీక్ష వాయిదా వేయాలని పీయూ పీజీ విద్యార్థులు రూప్ సింగ్, అనిల్, బాలరాజ్, మధు,వంశీ,మల్లేష్ అన్నారు.సోమవారం పాలమూరు యూనివర్సిటీ అడ్మిన్ దగ్గర ధర్నాచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలమూరు యూని వర్సిటీ పరిధిలో పీజీ4వ సెమిస్టరు పరీక్షలు నడుస్తున్నాయన్నారు.ఈ నెల 19న రాఖీ పౌర్ణమి పండుగ,21తేదినా యూజీసీ నెట్ ఎగ్జామ్స్ వున్న కూడ ఆరోజు కూడా పీజీ పరీక్ష పెట్టారని తెలిపారు.కొన్ని రోజులకు ముందు పరీక్షల కంట్రోలర్ కలిసి వినతిపత్రం ఇచ్చిన ఇప్పటికి నిరంకుశ ధోరణి వైఖరి వహిస్తున్నారని తెలిపారు.ఇప్పటికైనాపీజీ 4వ సెమిస్టరు పరీక్షను వాయిదా వేయాలని కోరారు.

ప్రజావాణి ఫిర్యాదులు తక్షణమే పరిష్కరించాలి : కలెక్టర్

నవ తెలంగాణ మహబూబ్ నగర్



ప్రజావాణిలో ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులకు తక్షణమే పరిష్కారం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి వినతులను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు స్వీకరించారు.ఈ సందర్భంగా అధికారులతో ఆమె మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారుల నుంచి సమాధానం వెళ్లాలని తెలిపారు. మండల గ్రామస్థాయి వరకు వచ్చే ప్రతి ఫిర్యాదు పరిష్కారం కావాలని తెలిపారు.

సహకార రుణమాఫీలో రాష్ట్రంలోనే ఉప్పునుంతల సొసైటీ టాప్

- 30 కోట్ల పంట రుణాలు మాఫీ
- వ్యవసాయ రుణాలపై సహకార బ్యాంకులు ప్రత్యేక దృష్టి
- రైతులు అప్పులు చెల్లించడంతోనే సొసైటీలు అభివృద్ధి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్‌ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో 4 వేల కోట్లు ఉండగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో రూ 500 కోట్లుమాఫీ అయితే ఒక ఉప్పునుంతల మండలంలోని రూ30 కోట్లు మాఫీ కావడం పట్ల రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఉప్పునుంతల సహకార సంఘంలో ఒక 10,168 పొదుపు ఖాతా లున్నాయి. 3892 మంది రైతులకు గాను 3827 మందికి సిఫా రసుచేయగా రూ.30కోట్ల23వేల 200 పంట రుణాలు మాఫీ అయ్యాయి. దీర్ఘకాలిక అప్పులు 333 మందికి 13 కోట్లు ఇచ్చారు. స్వయం ఉపాధి కింద 16 లక్షలు బంగారు రుణాల కింద 8 కోట్లు రైతులకు అందజేశారు.ఉప్పునుంతల సహకారం బ్యాంకు 41 కోట్లు అప్పు ఉండగా సహకార సంఘానికి 51 కోట్ల ఆదాయం ఉంది. 1986లో ఏర్పడిన ఈ సొసైటీకి వెల్టూరు, ఉప్పునుంతల, పెద్దాపురం సహకార సంఘాలు ఉన్నాయి..



2012 నాటికి 3.50కోట్లు నష్టాల్లో ఉన్న ఈ సొసైటీ ఇప్పుడు 10 కోట్ల కు పైగా ఆదాయంతో నడుస్తోంది. ఈ సహకార సంఘ పరిధిలో 15 మెట్రో టన్నుల గోదాం ఒకటి ఒక ఎకరా నాలుగు గుంటల స్థలంలో 1500 మెట్రిక్ టన్నుల భవనం 20 కుంటల పరిధిలో సొంత భవనం ముల్గరలో అర ఎకరం పొలంలో 750 మెట్రిక్ టన్నుల గోదాం ఉప్పరిపల్లిలో 15 గుంటల లో 750 మెట్రిక్ టన్నుల భవనం ఉంది. వెల్టూర్లో పాత భవనం స్థానంలో కొత్త భవనాన్ని ఏర్పాటు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. కంసాన్పల్లి ల 20 గుంటలలో సొంత భవనం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణలోని ఉప్పునుంతల సహకార సంఘానికి అత్యధికంగా రుణమాఫీ కావడం రైతులను సంతోషానికి గురిచేస్తుంది. నాగర్‌కర్నూల్ సహకార సంఘంలో మొత్తం సభ్యులు 1645 మంది ఉన్నారు. వీరు 11 కొట్ల48 లక్షల69,071 అప్పుగా తీసుకున్నారు. రుణమాఫీ మొదటిసారి 675 మందికి 31కొట్ల 28 లోల 6,377 మందికి, రెండోసారి 11 మందికి 57,51, 630 లక్షలు రుణమాఫీ వచ్చింది.లక్ష నుంచి లక్షన్నర మాఫీ అయిన 251 మందికి 29 కొట్ల46 లక్షల2,826 కోట్లు మాఫీ అయ్యింది. ఈ సహకార సంఘంలో మొత్తం 884 మంది రైతులకు రూ. 48 కొట్ల05లక్షల9,631లు మాఫీ అయ్యాయి. ఉమ్మడి మహ బూబ్‌నగర్ జిల్లాలో మొత్తం 500 కోట్ల రుణమాఫీకి ప్రతిపాదనలు పంపగా నాలుగు కోట్ల 80 లక్షల రుణమాఫీ అయింది.

రుణమాఫీ కావడం సంతోషం



కష్ట కష్టాల్లో ఉన్న మాకు తెలంగాణ ప్రభుత్వం రుణమాఫీ చేయడం స్వాగతిస్తున్నాం.ముఖ్యంగా పంట రుణాలు సహకార సంఘం ద్వారా రెండు సంవత్స రాల క్రితం తీసుకుందాం.ఏటా ఉన్న చెల్లింపులు చేస్తున్నాం. కానీ అప్పులు ఏటా ఉన్న చెల్లింపులు చేస్తున్నాం కానీ అప్పులు తీరడం లేదు. రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ ప్రకటించడంతో నాకు రెండు లక్ష యాభై వేల రుణ మాఫీ అయింది.

భూపాల్ సింగ్,ఉప్పునుంతల సహకార సంఘం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విధానాల వల్లనే మాకు రుణమాఫీ వచ్చింది



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో ప్రింట్ల సహకార సంఘానికి 30 కోట్లు మాఫీ అయ్యాయి.రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తే ఇంకా ముందు వరుసలో సహకార సహకార సంఘాన్ని నిలబెడతాం. 30 కోట్లకు పైగా వచ్చిన రుణమాఫీ వల్ల ఈ ప్రాంత రైతులు బలోపేతం అయ్యే అవకాశాలున్నాయి.

భూపతిరావు
ఉప్పునుంతల సహకార సంఘం

గ్రామీణ ప్రాంతాలలో ఎక్కువ మంది రైతులు సహకార సంఘాలకు అనుబంధంగా ఉండి పంట రుణాలు తీసుకుంటారు. గతంలో సింగిల్ విండో బ్యాంకులపై దుష్ప్రచారం ఉండేది. రుణాలు చెల్లించకపోతే బలవంతంగా వసూళ్లకు పాల్పడతారనే ఆలోచన నుంచి క్రమంగా సహకార సంఘాల ద్వారా రుణం ఎక్కువగా ఉపయోగకరంగా ఉంటుందని రైతులు అంటున్నారు. అందుకే కోట్ల రూపాయలు పంట రుణాలు తీసుకొని సకాలంలో చెల్లిస్తూ ఇటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి కావడంతోపాటు సహకార సంఘాలను సైతం బలోపేతం కావడానికి సహకరి స్తున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా ఉప్పుదుంతల మండల సహకార సంఘం ద్వారా 3892 మంది రైతులకు రూ. 30 కోట్ల23 వేల 200 లు పంట రుణాలు తీసుకోగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీలో 30 కోట్లు మాఫీఅయ్యి తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉండడం గమనర్హం.

రైతులు సహకార సిబ్బంది వల్లే రాష్టంలో టాప్



ఉప్పునుంతల సహకార సంఘంలో రైతులు సిబ్బంది సహకారం వల్లనే ఇప్పుడు 10 కోట్ల ఆదాయంలోకి వచ్చాం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీలో 30 కోట్లు మాఫీ అయ్యింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకా గ్రాంట్ ఇస్తే ఆదాయంలో అగ్రగామిగా ఉప్పునుంతల సహకార సంఘాన్ని నిలబెడతాం.

అరవిందరావు, సీఈవో
ఉప్పునుంతల

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

విద్యార్థులు అన్ని రకాల మత్తు పదార్థాలకు మదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. సోమవారం బాలురాజ్ జూనియర్ కళాశాలలో నషముక్త భారత్ అభియాన్ నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థుల మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచిగా చదివి అభివృద్ధిలోకి వచ్చి శక్తివంతమైన భారత దేశంలో భాగస్వాములు కావాలని వారు సూచించారు. కార్యక్రమంలో నషముక్త భారత్ అభియాన్ రాష్ట్ర కోఆర్డీనేటర్ మిస్‌డింపుల్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్,డీఎస్పీ వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో 10 ఫిర్యాదులు

నవతెలంగాణ-మహబూబ్ నగర్

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ డి.జానకి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించారు. వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎస్ఐ , సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు.మొత్తం 10 దరఖాస్తులు వచ్చాయి, అనుమాస్పదన వ్యక్తులు కనబడినా, సంఘ వ్యతిరేక చర్యలు జరుగుతు న్నాయని దృష్టికి వచ్చిన, గంజాయి విక్రయం జరుగుతున్నా లేదా రవాన చేస్తున్న, వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు, 100 కి లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూం నెంబర్ 8712659360 కి ఫోన్ ద్వారా సమాచారం చేయగలరని. సమాచారం తెలిపిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతామన్నారు.

కరాటే పోటీలో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ- మహబూబ్ నగర్

కల్వకుర్తి పట్టణంలో విక్టరీ షోటోకాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన 2వ నేషనల్ కరాటే చాంపియన్‌షిప్‌లో జిల్లా కేంద్ర పద్మావతి కాలనీలో గల లిటిల్ ఏంజిల్స్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటి పతకాలు సాధించినట్లు డ్రాగన్ షోటోకాన్ అర్బన్ అధ్యక్షుడు, సీనియర్ కరాటే మాస్టర్ ఎస్ కే. మోసీన్ తెలిపారు.ఈ పోటీల్లో ఆయా విభాగాల్లో గీతిక, రామేశ్వరి, గణేశ్, ప్రవీణ్, భానుప్రకాశ్, బంగారు పతకాలు, స్వాతి, నవ్య, లావణ్య సంగీత, శివ వెండి పతకాలు, నిహారిక, సాయి చరణ్, భానుశ్రీ కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. పతకాలు పొందిన విద్యార్థులను సోమవారం పాఠశాలలో కరస్పాండెంట్ హెచ్ జే.ఉజ్వల, ప్రిన్సిపల్ హెచ్ జే.రాఘవేందర్ డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ స్పోర్ట్స్ ఫౌండర్ సాలంబిన్ ఉమర్, చీఫ్ ఎగ్జామినర్ అమ్రేష్ అభినందించారు.కార్యక్రమంలో కరాటే మాస్టర్ ఎస్‌కే.మోసిన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల జీతాలు విడుదల చేయాలి

- డీపీఓకు సీఐటీయూ నాయకుల వినతి



నవతెలంగాణ- మహబూబ్‌నగర్

జిల్లాల్లో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల జీతాలు తక్షణమే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.సోమవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతన డీపీఓగా వచ్చిన పార్థసారథికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లో గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న కార్మికుల జీతాలు తక్షణమే విడుదల చేయాలన్నారు.గ్రామ పంచాయతీలో అయినా పెండింగ్ ఉన్న ఇతర కారణాలతో తో ఆగిపోయిన నా దృష్టికి తీసుకురావాలని అధికారులు చేప్పారని ఆయన తెలిపారు. నెలల తరబడి పెండింగ్లో ఉండడం వల్ల కార్మికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తుచేశారు.రాష్ట్ర మొత్తంగా ఈ కుబేర్ యాప్ లో ఈ డబ్బులు పడడం వల్ల ఇబ్బందులు వస్తున్నాయని తెలిపారు. వీటన్నిటిని సరిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.జిల్లాలోని ఎంపీడబ్ల్యు వర్కర్లందరూ వేతనాల కోసం ఇబ్బందులు పడుతున్న విషయమై తక్షణం రాష్ట్ర ప్రభుత్వం స్పందించి స్పెషల్ గ్రాండ్లను ఎక్కడా పెండింగ్ ఉండకుండా విడుదల చేస్తామని అధికారులు హమీనిచ్చారు.ఈ కార్యక్రమంలో కురుమూర్తి, వెంకటేష్ గౌడ్ ,నారాయణలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అండర్ బ్రిడ్జి వద్దు. ఫ్లైఓవర్ వేయండి

- ఎంపీ అరుణమ్మకు ఆయా గ్రామస్తుల వినతి..

నవతెలంగాణ - బాలానగర్

రాజాపూర్ మండలం రంగారెడ్డి గూడలో రైల్వే అండర్ బ్రిడ్జి వద్దని పై వంతెనని ఏర్పాటు చేయాలని కోరుతూ పలువురు బీజేపీ నాయకులతో పాటు ఆయా గ్రామాల ప్రజలు సోమవారం ఎంపీ అరుణమ్మ కు వినతిపత్రం అందజేశారు.రైల్వే గేటు దగ్గర ప్రస్తుతం సర్వే చేసి అండర్ బ్రిడ్జి వెయ్యాలని, రైల్వే అధికారులు సన్నాహాలు చేస్తున్నారని.., అందుకు పనులు కూడా మొదలు పెడుతున్నారని అయితే ఆ ప్రాంతంలో అండర్ బ్రిడ్జి వేయకుండా...పై వంతెనను ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు కావలి రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి ఆనంద్, ఏబీవీపీ నాయకులు బాలరాజ్, కాటేపాక మోహన్ కుమార్, మహేష్, విజయ్, జవాజి, శ్రీశైలం, బాగా మల్లేష్, భైరమోని శ్రీను, అనిల్, బాలు, శ్రీనివాసులు, యాదగిరి, చాపల రమేష్, మంగలి నరసింహులు, నిరంజన్, రాజు,నర్సింగ్, భద్ర నాయక్, హీరియా నాయక్, శివ, కల్లేపల్లి, అగ్రహారం పొట్లపల్లి, గుండ్ల పొట్లపల్లి, పలుగు తండా గ్రామస్తులు పాల్గొన్నారు.



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకుందాం

- ఆల్ ట్రేడ్ యూనియన్స్ పిలుపు

నవ తెలంగాణ మహబూబ్ నగర్



క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకుందాం అని అన్ని కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు.సోమవారం జాయింట్ ప్లాట్ఫామ్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ అండ్ సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ చౌరస్తాలో నిరసన నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రేడ్ యూనియన్ల నాయకులు సీఐటీయూ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు రాములుయాదవ్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం రామ్మోహన్లు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం మోడీ నాయకత్వంలో కార్పొరేట్ల ప్రభుత్వమని, ప్రజా,కార్మిక,రైతు వ్యతిరేక పరిపాలన సాగిస్తుందన్నారు.జాతీయ సహజ వనరులైన ప్రభుత్వ రంగసంస్థలను రైల్వే,బొగ్గు, గనులు విమానయాన, చమురు సంస్థలను కారు చౌవుకగా స్వదేశీ,విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని, పార్లమెంటులో మూడు రైతాంగ వ్యతిరేక చట్టాలను నిరం కుశంగా ఆమోదించుకున్నప్పటికీ కార్మిక కర్షక ఉద్యమంతో ఆ చట్టాలను ఉపసంహరిం చుకున్నదన్నారు.అయినా 2015లో నరేంద్ర మోడీ పార్లమెంట్లో ఇచ్చిన కనీసం మద్దతు ధరహామీ నేటికి అమలు చేయలేదని మండిపడ్డారు. కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి ఆహార ఉత్పత్తులకు సబ్సిడీలు తగ్గించి ప్రజలను మోసం చేసిందన్నారు. ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరుగు తున్న ఉద్యమాలపై ఉక్కు పాదం మోపుతుందన్నారు.

పౌరుల ప్రాథమిక హక్కులను హరిస్తుందని, ఉపాధి, నిరుద్యోగం ,అధిక ధరలు, ఆకలి, అసమానతలు, ఆరోగ్య రక్షణ లాంటి ప్రాథ మిక సమస్యలను జటిలం చేస్తున్నదన్నారు. . ప్రపంచంలోనే భిన్నత్వంలో ఏకత్వం కలిగిన గొప్ప ప్రజాస్వామ్య దేశమైన భారతదేశాన్ని 200 సంవత్స రాల నాటి బ్రిటిష్ దాస్య శృంఖలాల నుంచి స్వాత ంత్రాన్ని సాధించుకుంటే ,నేడు స్వాతంత్రాన్ని ప్రజా స్వామ్యాన్ని, కార్పొరేట్లకు ,విదేశీ సామ్రాజ్యవాద శక్తులకు దేశసంపదను, సార్వభౌమత్వాన్ని ప్రజా స్వామ్య హక్కులను తాకట్టు పెడుతోందన్నారు. కార్మిక హక్కులను కాలరాస్తూ 12 గంటల పనిని అమలు చేస్తుందని, ధనవంతులకు రాయితీలు కల్పిస్తూ, పేదలపై భారాలు మోపుతుందని ఆరోపించారు. సంపద కలిగిన కార్పొరేట్లపై సంపద టాక్స్ విధించి విద్యా, ఆరోగ్యం ,వైద్య సదుపాయాలకు వాటిని కేటాయించాలని కోరారు. కార్మికులందరికీ కనీస వేతనం రూ.26వేల , 10,000 పెన్షన్ ఇవ్వాలని డిమా ండ్ చేశారు. పిఎఫ్ ,ఈఎస్ఐ, బోనసు ,గ్రాటిటీ, పెన్షన్ అమలు పరచాలని డిమాండ్ చేస్తూ 14 వ తారీకు రోజు అర్ధరాత్రి వరకు జరిగే జన జాగరణను జయప్రదం చేయాలనివారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ ,టౌన్ కన్వీనర్ రాజ్‌కుమార్, ఐఎన్‌టియూసీ నాయకులు బాబుమియా, వినయ్, అశ్విన్, గోపాల్‌రాజా, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక రైతు ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ సవరించాలి : తెలంగాణ రైతు సంఘం

నవతెలంగాణ- మహమ్మదాబాద్



దేశాన్ని దోచుకొని దోపిడీ చేస్తున్న విదేశీ కార్పొరేటర్ వ్యవస్థ దేశాన్ని విడిచి వెళ్లాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జీ నర్సింలు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్యలు అన్నారు. తెలంగాణ రైతు సంఘం తరఫున క్విట్ ఇండియా స్ఫూర్తితో సోమవారం మండల కేంద్రంలో నిరసన తెలిపి కరపత్రం విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని సామా న్యులకు మాటల్లో, సంపన్నులు కార్పొరేటర్లకు మూ టలు వడ్డించే విధంగా మోడీ ప్రభుత్వం కేంద్రంలో బడ్జెట్ను ప్రవేశ పెట్టిందని,అత్యంత కీలకమైన వ్యవసాయ పారిశ్రామిక రంగానికి ఈ బడ్జెట్ ప్రాధాన్యత ఇవ్వలేదు అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ బడా పెట్టుబడిదారులకు పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. దేశంలో కార్మికులు పోరాటం ద్వారా సాధిస్తున్న కార్మిక హక్కులను చట్టాలను రద్దుచేసి కార్మిక కోడ్లను తీసుకు రావడం దుర్మార్గమని వాటిని రద్దు చేయాలని కేంద్ర బడ్జెట్లో సైతం ప్రజలకు కార్మికులకు రైతులకు అనుకూలంగా లేనందున బడ్జెట్లో సవరించి రైతన్న వ్యవసాయ కూలీలకు కార్మికులకు ప్రజానీకానికి లాభం చేకూరే విధంగా బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వం విదేశీ కార్పొరేటర్లకు ఐదు శాతం పన్ను రాయితీ కల్పించడం దుర్మార్గమన్నారు. దానిని వెంటనే ఉపసంహరించుకోవాలని వారు తెలిపారు. దేశవ్యాప్తంగా వ్యవసాయ రంగంలో పరిశోధనలకు ప్రభుత్వం తప్పుకొని బహుళ జాతి కంపెనీలైనా సిన్జెంటా,బేర్, అమెజాన్ తదితర కంపెనీలతో ఐసిఏఆర్ ఒప్పందం చేసుకోవడం దుర్మార్గ మని తక్షణమే ఐసిఏఆర్ ఒప్పందాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. రైతులు పండించిన అన్ని పంటలకు మద్దతు ధరలు నిర్ణయించి పార్లమెంటులో చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.స్వామినాథన్ కమిటీ సిఫార్సులకు కారంగా మద్దతు ధరలు నిర్ణయించి చట్టం చేయా లన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ సౌర చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని మోటార్లు కు మీటర్లు పెట్టే విధానాన్ని విరమించుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేట్ సొంగ్ పరం చేయకుండా ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని రైల్వే ఓడరేవులు విమానాశ్రయాలు రోడ్లను మొదలగు వాటిని కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పడం మానుకొని ప్రభుత్వ రంగంలో కొనసాగించాలన్నారు. ప్రైవేట్ కంపెనీలో సైతం ఉద్యోగ భద్రత కల్పించాలని వారు అన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులురాజు,రాములు,శేఖర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎర్ర సత్యం వర్ధంతి



హన్వాడలో..



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎంపీ వెంకటేష్ ప్రముఖులందరూ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

మహబూబ్ నగర్ :మహబూబ్ నగర్ జిల్లా వ్యాప్తంగా మాజీ ఎమ్మెల్యే ఎర్ర సత్యం 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.గ్రామాలు మొదలుకొని పట్టణంలోని ప్రధాన చౌరస్తాలు, బస్తీలలో కూడా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. ఎర్ర సత్యం చౌరస్తాలో ఉన్న ఆయన విగ్రహానికి దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఎర్ర శేకర్ మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్

హన్వాడ : మండలంలో ఎర్ర సత్యం 29వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ జిల్లా కార్యదర్శి ఎండి కాసిం, మాజీ ఎంపీపీ బాలరాజ్ ,నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో మాజీ సర్పంచ్ పత్తేపురం బాలకృష్ణయ్య ఎర్ర సత్యం చిత్రపటానికి పూలమాలు వేసి ఘన ంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరేందర్ మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ వెంకన్న మాజీ ఎంపీపీ పల్లెమోని వెంకన్న నాగన్న, అనంత రెడ్డి, కొండా లక్ష్మయ్య మాజీ సర్పంచ్ చెన్నయ్య, యాదయ్య చెన్నయ్య, ఆంజనేయులు, జుకే నాయక్ పాల్గొన్నారు

బాలానగర్ : మండల పరిధిలోని ఎర్ర సత్యం కాలనీలో సోదరుడు మాజీ జడ్చర్ల ఎమ్మెల్యే ఎర్ర సత్యం మహబూబ్‌నగర్ గిరిజన నాయకులు జరుపల లక్ష్మణ్ నాయక్ వర్ధంతి సందర్భంగా పాల్గొని నివాళులర్పించారు.

విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ



నవతెలంగాణ- హన్వాడ

మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో బుద్ధి లైట్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు నోటుబుక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ఉపేక్షా మాతాజీ హైదరాబాద్ వారి సహకారంతో అందించారని బుద్ధారం నిర్మాణ కమిటీ జిల్లా అధ్యక్షులు మాజీ సర్పంచ్ హత్య పురం బాలకృష్ణయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలోపాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ గ్రామపంచాయతీ కార్యదర్శులు సుభద్ర గ్రామం మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు టి రాములు ,గ్రామ పెద్దలు మధురయ్య, అంజయ్య, మన్నపురం రాములు, శీను, రాకేష్ లింగమయ్య, సిపుర్ల అంజయ్య, లాలయ్య, వేపూరు వెంకటయ్య, డ్రైవర్ రాముడు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకూ పోరాటం ఆగదు

- పట్టణ ఉపాధ్యక్షుడు కేశవులు



జడ్చర్ల : సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదని పట్టణ ఉపాధ్యక్షుడు కేశవులు అన్నారు. 8వ రోజుకు చేరిన మున్సిపల్ జడ్చర్ల కార్మికుల ఆందోళన కార్యక్రమాలు ఈరోజు దశల వారి పోరాటంలో భాగంగా కావేరమ్మ పేట మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ యొక్క కార్యక్రమానికి ప్రారంభిస్తూ, పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు సుంకసారి కేశవులు,బిల్ కలెక్టర్లు చిన్ని కృష్ణ, రాజశేఖర్, తిరుపతయ్య, జిల్లా అధ్యక్షుడు ఆకుల వెంకటేష్, మాట్లాడుతూ గత ఏడు రోజులుగా జడ్చర్ల శానిటేషన్ విభాగం కార్మికులు దశల వారి పోరాటాలు చేస్తున్న పలకరించకుండా, మాట్లాడకుండా కమిషనర్ అధికారులు పాలకవర్గం ఉందన్నారు. తోటి దళిత మహి ళలను కార్మికులను, అవమానపరుస్తూ కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యాన్నికి గురి చేస్తున్న విషయాన్ని తీవ్రంగా ఖండించారు.కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున బొడ్డెమ్మలు వేస్తూ నిరసన తెలిపారు. రేపు కూడా కొనసాగుతుందని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ, ఎం మహేష్ ఉపాధ్యక్షులు దేవమ్మ ఎస్. నరసింహులు,కే.కృష్ణ,కార్యవర్గ సభ్యులు విద్యాసాగర్, రమేష్ ఎస్. యాదయ్య, అనురాధ సత్యమ్మ,,శ్యామల, శివమ్మ ఆటో డ్రైవర్లు,పాండు, శ్రీను గణేష్, శివ శ్రీశైలం, కార్మికులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ -మహబూబ్ నగర్



ఏఐఎస్ఎఫ్ 89వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మహబూబ్ నగర్ జిల్లా సమితి ఆధ్వర్యం లో తెలంగాణ చౌరస్తా లో సోమవారం జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహిం చారు. పాలమూరు యూనివర్సిటీ ఏఐ ఎస్ఎఫ్ మాజీ గలేన మాట్లాడుతూ ఈ దేశ స్వాతంత్రం రాక పూర్వమే దేశంలో మొట్టమొదటి విద్యార్థి సంఘం గా లక్నో మహానగరంలో భగత్ సింగ్,రాజ్ గురు.సుకుదేవ్. ఆజాదుల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్రుద్దీన్ బాస్. ప్రేమ్ నారాయణ భార్గవ్ నాయకత్వాన 1936 ఆగస్టు 12న ఏఐఎస్ఎఫ్ఏర్పడినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బి. బాలకిషన్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నిర్మాణ బాధ్యులు డి. రాము ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సి.రాజు కే. లక్ష్మణ్ జిల్లా నాయకులు శేఖర్. మధు. రమేష్. అశోక్. శంకర్. నాగేంద్ర. తదితరులు పాల్గొన్నారు.

లోయర్ జూరాలలో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండల పరిధిలోని జూరాల దిగువ జల విద్యుత్ కేంద్రంలో సోమవారం విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినట్లు డీఈ పవన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో కృష్ణా నదికి వరద రావడంతో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినా వరద ప్రవాహం అధికంగా ఉండడంతో విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోకి నీరు వెనుకకు రావడంతో విద్యుత్తు నిలిపివేసినట్లు తెలిపారు. దాదాపు 20 రోజుల అనంతరం ఆదివారం కృష్ణా నదిలో వరద ప్రవాహం తగ్గడంతో తిరిగి విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. గడిచిన 24 గంటల్లో ఆరు యూనిట్లలో 240 మెగా యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి చేసినట్లు డీఈ తెలిపారు.

కాలువ పూడికతీత పనులు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూర్



ఆత్మకూరు మండల పరిధిలోని పిన్నెంచెర్ల గ్రామంలో భీమా ఫేజ్ బి2 కాలువ పూడికతీత పనులను సోమవారం ప్రారంభించినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సహకారంతో పిన్నెంచర్ల గ్రామంలో కాలువ పూడికతీత, ముళ్లపొదల తొలగింపు పనులు చేపట్టి చివరి ఆ యకట్టు వరకు సాగునీరు అందేలా కృషి చేస్తామన్నారు. కాలువ పూడిక తీత పనులకు సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు హుజూర్ రాములు, మున్నూరు శ్రీను, విజయలక్ష్మి, ఖాజన్న, విష్ణు, వెంకటేష్, సత్యన్న, మున్నూరు శ్రీను, మల్లేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై గుంతలను పూడ్చండి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్



కాలనీవాసులతో కలిసి రోడ్డును పరిశీలిస్తున్న జబ్బార్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని అంతర్గత రోడ్లపై గుంతలను పూడ్చాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ.జబ్బార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన పట్టణంలోని పెబ్బేరు రోడ్డులో గల నర్సింహకాలనీ ముఖద్వారం వద్ద గుంతలను కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సింహకాలనీ ముఖద్వారం వద్ద గతంలో నీళ్ల పోయేందుకు తీసిన మట్టి ఇటీవల కురిసిన వర్షాలకు పెద్ద గుంతగా మారిందన్నారు. ప్రధాన రహదారి ప్రక్కనే పెద్ద గుంతలు పడడంతో వాహనదారులు వృద్ధులు, చిన్నారులు కిందపడి గాయాల పాలవుతున్నారన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే గుంతలను పూడ్చి, ఆరోడ్డుపై సీసీవేసి ప్రజల ఇబ్బందులు తీర్చాలన్నారు. లేకుంటే ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడ్తామని హెచ్చరించారు.

భవన నిర్మాణ కార్మికులకు డబ్బులు చెల్లించండి

• సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్



కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

శిక్షణ పొందిన భవన నిర్మాణ కార్మికులకు తక్షణమే డబ్బులు చెల్లించాలని సీఐటీయూ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ ఆదర్శ్ సురభికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ భవన నిర్మాణ, అధర్ వర్కర్స్ యూనియన్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బిలి నిక్సన్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అజయ్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని అమరచింత, నాగవరం, కల్వరాల, చెన్నారం గ్రామాల్లో భవన నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ఆధ్వర్యంలో 15 రోజులపాటు శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్లు అందజేశారని శిక్షణ కాలంలో ప్రతి కార్మికుడికి జీవన భృతి కింద రూ.4,500 చెల్లిస్తామన్న అధికారులు ఇప్పటి వరకు చెల్లించలేదన్నారు. ఆడబ్బులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, దుర్గా, జ్యోతి, సువార్తమ్మ, సువర్ణ, శారదమ్మ ,శేఖర్, అయుబ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ కళాశాలల్లో వసతులు కరువు

• ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవ



నవతెలంగాణ-ఆత్మకూరు

జిల్లాలోని అనేక ప్రైవేట్ కళాశాలల్లో సరియైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కె.రాఘవ అన్నారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని వికాస్ జూనియర్ కళాశాలను ఎస్ఎఫ్ఐ నాయకులు సందర్శించి అక్కడి సమస్యలపై సర్వే నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ వికాస్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎంఎల్‌టి కోర్స్ విద్యార్థులకు తగిన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. అడ్మిషన్ ఫీజు అని, సంవత్సరం ఫీజు అని విద్యార్థులతో వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తూ వారికి కనీస వసతులు కల్పించడం లేదన్నారు. మరుగుదొడ్లు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కళాశాలల యాజమాన్యాలకు ఫీజులు ఉన్న శ్రద్ధ విద్యార్థులకు వసతులు కల్పించడంలో లేదా అని ప్రశ్నించారు. తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు రవి, శ్రీహరి, శ్రీనాథ్ బుడ్డు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ జ్యోతి యాత్ర విజయవంతం



నవతెలంగాణ -ఆత్మకూరు

రాజీవ్ గాంధీ జ్యోతి యాత్ర విజయవంతమైనట్లు ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. సోమవారం మక్తల్ నిర్వహించిన రాజీవ్ గాంధీ జ్యోతి యాత్రకు ఆత్మకూరు మండలం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు వాహనాలపై భారీ సంఖ్యలో తరలి వెళ్లినట్లు తెలిపారు. కృష్ణ మండలం టైరోడ్డు చెక్ పోస్ట్ వద్ద కర్ణాటక నాయకులు దురై స్వామి నుంచి రాజీవ్ సద్భావన యాత్ర జ్యోతిని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అందుకొని అక్కడి నుంచి బైక్ ర్యాలీ నిర్వహించారన్నారు. ర్యాలీ మక్తల్ పట్టణ పురవీధుల గుండా నారాయణ పేట జిల్లాలోకి ప్రవేశించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్ , మాజీ అధ్యక్షులు రహమతుల్లా, కాంగ్రెస్ పార్టీ వనపర్తి జిల్లా కార్యదర్శి అయూబ్ ఖాన్, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి

• కలెక్టర్ ఆదర్శ్ సురభి
• ఘనంగా జాతీయ యువజన దినోత్సవం
• సన్మార్గంలో నడుస్తామని యువతతో ప్రతిజ్ఞ



ప్రతిజ్ఞ చేయిస్తున్న కలెక్టర్ ఆదర్శ్ సురభి

నవతెలంగాణ-వనపర్తి రూరల్

మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కలెక్టర్ ఆదర్శ సురభి యువతకు సూచించారు సోమవారం జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కలెక్టోరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లా డుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలు సాధించాలన్నారు. నషా ముక్త్ భారత్ కింద యువతను మాదకద్రవ్యాల వినియోగం నుంచి దూరంగా ఉంచేందుకు సమాజంలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అనంతరం అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ సన్మార్గంలో నడుస్తామని యువతతో ప్రతిజ్ఞ చేయించారు. కలెక్టర్‌తో పాటు జిల్లా అధికారులు సైతం ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేష్, జిల్లా అధికారులు, యువకులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు పకడ్బందీగా ఏర్పాట్లు

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో ఆయన స్వతంత్ర దినోత్సవం వేడుకల ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏర్పాట్లకు గాను ప్రొటోకాల్ నోడల్ అధికారిగా ఆర్డీవో వ్యవహరిస్తారన్నారు. షామియానా, కూర్చోవడానికి కావలసిన ఏర్పాట్లు , ఆహ్వాన పత్రికలు పంపించడం వంటి కార్యక్రమాలను చూసుకోవాలని ఆర్డీవోను ఆదేశించారు. పూలతో వేదిక అలంకరణ తదితర ఏర్పాట్లు ఉద్యానవన శాఖ అధికారి చూసుకోవాలని, పోలీసు బందోబస్తు గార్డప్ అనర్ జిల్లా పోలీస్ శాఖకు అప్పగించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలను త్రివర్ణ రంగుల్లో విద్యుత్ దీపాలను అలంకరించాలన్నారు. స్టాల్స్, ప్రథమ చికిత్స ఫైర్ ఇంజన్ శాఖ వారు ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, ఎం.నగేష్, అడిషనల్ ఎస్పీ తేజావత్ రామదాసు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూడాలి

ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులు పెండింగ్ లేకుండా చూసుకోవాలని కలెక్టర్ ఆదర్శ్‌సురభి అధికారులకు సూచించారు. సోమవారం ప్రజావాణి హాల్లో అదనపు కలెక్టర్లు సంచిత్ గంగ్వార్, నగేష్‌తో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలు ప్రజావాణిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా వచ్చినటువంటి ఫిర్యాదులను క్షుణ్ణంగా అధ్యయనం చేసి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ , పర్యాటక శాఖ మంత్రికి ప్రజల నుంచి వచ్చిన 177 ఫిర్యాదులను ఆయా శాఖలకు పంపించాలన్నారు. రెండు రోజుల్లో పరిష్కరించాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒకవేళ ఫిర్యాదులు పరిష్కరించలేనివి ఉంటే ఫిర్యాదుదారుకు లేఖ ద్వారా తెలియపరచాలని సూచించారు. ప్రజావాణికి మొత్తం 60 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. ఈ నెల 20 నుంచి ఎస్ఎస్ఆర్ ప్రా రంభం అవుతుందని ఓటరు నమోదుకు లేదా తొలగించేందుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించాలని ఆయన తాసీల్దార్లను వెబ్ ఎక్స్ ద్వారా ఆదేశించారు.

అభివృద్ధి పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలి

జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో మంజూరైన అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన మున్సిపల్ కమిషనర్లు, ఇంజనీర్లతో మున్సిపాలిటీల్లో టీయూఎఫ్, ఐడీసీ, ఎస్‌డీ ఎఫ్ నిధులతో చేపట్టిన పనులు, ప్రస్తుతం వాటి పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రైన్లు, రోడ్ల విస్తరణ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటికే పనులు ప్రారంభమైన వాటిని త్వరగా పూర్తి చేసి, టెండర్ పూర్తికాని వాటికి వారం రోజుల్లో టెండర్ పిలవాలని ఆదేశించారు. శాఖపరమైన అనుమతులు పొందాల్సిన వాటికి ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపించి అనుమతులు తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ కార్యనిర్వాహక ఇంజనీర్ విజయభాస్కర్ రెడ్డిని ఆదేశించారు. పనులు పెండింగ్‌లో పెట్టొద్దని, పనుల్లో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఈలు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, రోడ్లు భవనాల శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, యువకులు

పోలీస్‌వాహన డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి

• ఎస్పీ రావుల గిరిధర్



పోలీసు వాహన డ్రైవర్లతో మాట్లాడుతున్న ఎస్పీ గిరిధర్

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పోలీసు వాహనాల డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పరిధిలోని పోలీసు వాహనాల డ్రైవర్లకు హనుమకొండ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ పుప్పాల వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు డ్రైవింగ్ పైనే దృష్టి ఉంచాలని, వాహనాలను సొంత వాహనాల వలె మంచి కండిషన్‌లో ఉంచుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు సర్వీసింగ్ చేయించాలన్నారు. ప్రతి ఏటా రోడ్డు ప్రమాదాలతో పది లక్షల మంది మరణిస్తున్నారని 4 లక్షల మంది క్షతగాత్రులు అవుతున్నారన్నారు, ప్రతి నిమిషం ఒక ప్రమాదం జరుగుతుందని ఆయన తెలిపారు. డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలకు గురైన వారి కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి వస్తుందన్నారు. డ్రైవింగ్ చేసేటప్పుడు పరిసరాలను నిశితంగా గమనిస్తూ ముందుకెళ్లాలని, విశ్రాంతి సమయాన్ని వృధా చేయొద్దన్నారు. విశ్రాంతి తీసుకోకుండా వాహనాలు నడిపితే ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. డ్రైవర్ల భావోద్వేగాలన్నీ వాహనాలు ఎక్కే వరకే ఉండాలని డ్రైవింగ్ సీట్లో కూర్చున్నాక పూర్తిస్థాయిలో డ్రైవింగ్ పైనే దృష్టి ఉంచాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్ మాట్లాడడం, ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమించడం వంటివి చేయొద్దన్నారు. డ్రైవరు సీటు బెల్టు ధరించడమే కాకుండా వాహనంలో కూర్చున్న అధికారులు కూడా సీటుబెల్టు ధరించేలా చొరవ చూపాలన్నారు. ఏదైనా ఆరోగ్య, కుటుంబ, సమస్యలు ఉన్నప్పుడు అధికారులకు తెలియ జేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్, ఎంటీవో శ్రీనివాస్, వనపర్తి సీఐ నాగభూషణం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణికి పది ఫిర్యాదులు

జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి పది ఫిర్యాదులు అందాయని ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్ట ప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా, ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ మీ సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోవాలన్నారు. పోలీసులు ప్రజలకు మరింత దగ్గర అయ్యేలా శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఆయన అన్నారు.

ఏకకాలంలో రుణమాఫీ కాంగ్రెస్‌కే సాధ్యం

• కాంగ్రెస్ నాయకుడు గోవింద నాయుడు

నవతెలంగాణ-పెబ్బేరు



ఏకకాలంలో రుణమాఫీ అమలు చేయడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని వైశాఖ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, న్యాయవాది, ఎన్.గోవింద నాయుడు అన్నారు. సోమవారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఏకకాలంలో అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందన్నారు. ఇప్పటికే రెండు విడతల్లో లక్ష యాభై వేల రుణ మాఫీ పూర్తి చేశారని, ఈ నెల 15లోపు రెండు లక్షలు మాఫీ చేయనున్నారని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను రేవం త్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ విడతలవారీగా చేయడంతో వడ్డీలకు కూడా సరిపోలేదని ఆయన విమర్శించారు. ఏకకాలంలో రుణమాఫీ కావడంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్రం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాప్పటికీ ప్రజల ప్రయోజనాల కోసం రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తుం దన్నారు. గ్రామంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టామని, ప్రజల మధ్యే ఉంటూ ప్రభుత్వం నుండి వచ్చే అన్ని సంక్షేమ పథకాలను అందించి, గ్రామాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వర్షాకాలం కావడంతో గ్రామంలో సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న వారిని గుర్తించి ఆర్థికంగా సహకారం అందించడంతో పాటు ప్రభుత్వ వైద్య సిబ్బందిచే గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి వైద్య సేవలు అందించామన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



మృతుడి కుటుంబ సభ్యులకు నగదు అందజేస్తున్న తండా పెద్దలు

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని కొన్నూర్ తండాకు చెందిన తర్యా నాయక్ ఆదివారం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తండా పెద్దలు సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.20వేలు ఆర్థిక సాయం అందజేశారు. నగదు అందజేసిన వారిలో పాండునాయక్, రామచంద్ర నాయక్, నారాయణ, రవి నాయక్, శ్రీనివాస్ నాయక్ తదితరులు ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం అందజేత



నవతెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని పెద్దకారపాముల ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం పాఠశాలకు చెందిన 1980 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు రూ.15 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులైన పెద్దకొత్తపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మణ్ గౌడ్, దేవునితిర్మాలాపూర్ జెడ్‌పిహెచ్ఎస్ హెచ్ఎం దర్శి రాజయ్య, వీరారెడ్డి, లక్ష్మి ప్రధానోపాధ్యాయుడు జియోదీన్‌కు నగదు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము విద్యా బుద్ధులు నేర్చుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారం అందజేస్తామన్నారు. ప్రతి విద్యార్థి శ్రద్ధ, పట్టుదలతో చదివితే ఉన్నత స్థాయిలో ఎదుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దకొత్తపల్లి నోడల్ అధికారి జిహెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయులు అనిల్ కుమార్, క్లాస్మేట్ క్లబ్ ఫౌండర్ రాఘవేందర్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు

• ఆత్మకూరు ఎస్సై నరేందర్

నవతెలంగాణ-ఆత్మకూరు



వాహనదారులు నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పవని ఎస్సై నరేందర్ అన్నారు. సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల ప్రజలకు ట్రాఫిక్ నిబంధనలపై వివిధ రూపాల్లో అవగాహన కల్పించినా కూడా వాహనాలకు నెంబర్ ప్లేట్ లేకుండా తిరుగుతున్నారని, తల్లి దండ్రులు మైనర్లకు వాహనాలను ఇస్తున్నారని ట్రిపుల్ రైడింగ్, అతి వేగంగా అజాగ్రత్తగా వెళ్ళడం, రోడ్ల పైనే ఎక్కడ పడితే అక్కడ వాహ నాలను నిలిపి సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కొందరు యువకులు కనీస అవగాహన లేకుండా వాహనాలను నడిపి ప్రమాదాలకు గురవుతున్నారన్నారు. లైసెన్స్, నెంబర్ ప్లేట్, హెల్మెట్ లేకుండా, ట్రిపుల్ రైడింగ్, మొబైల్ రైడింగ్ , అతివేగంగా, అజాగ్రత్తగా నడపడం, ఆటోల్లో, జీపుల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే చట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలను సీజ్ చేస్తామన్నారు. అందరూ చట్టాలను గౌరవిస్తూ, సమాజంలో గౌరవంగా జీవించాలని ఎస్సై తెలిపారు.

మున్సిపాలిటీలో అవినీతి, అక్రమాలు

• కలెక్టర్‌కు అఖిలపక్ష ఐక్యవేదిక నాయకుల ఫిర్యాదు

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి మున్సిపాలిటీలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై అఖిల పక్షం ఆధ్వర్యంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలు నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన జనరల్ ఫండ్‌ను దారి మల్లి తోంద న్నారు. మిషన్ భగీరథ నీటి సరఫరా చేసే ఆర్‌డబ్ల్యూఎస్‌లో మున్సిపల్ సిబ్బంది పనిచేయడం, ప్రజా ప్రతినిధులు, కమిషనర్ ఇళ్లలో మున్సిపల్ సిబ్బందితో పని చేయిస్తున్నారన్నారు. ప్రతి రోజూ రామన్‌పాడు తాగునీరు సరఫరా అవుతున్నా ట్యాంకర్ల పేరుతో లక్షల బిల్లులు చెల్లిస్తున్నారని ఆరోపించారు.లీకేజీల పేరుతో 15వ ఫైనాన్స్ నుండి లక్షలు లక్షలు ఖర్చుపెట్టి వాటికి కావాల్సిన సామాన్లు తెప్పించి అవి ఉండగానే మళ్లి చీటీల పేరుతో పలు షాపులలో సామాన్లు తెచ్చుకొని వాటికి బిల్లులు చేసుకుంటు న్నార న్నారు. ప్రతిరోజు నీరు వస్తున్నా బోర్లు, మోటర్లు పేరుతో లక్షల లక్షల బిల్లులు చేస్తున్నారన్నారు. ఆర్డబ్ల్యూఎస్ వారు మిషన్ భగీరథ ద్వారా నీరు సరఫరా చేస్తున్న మున్సిపాలిటీ నుండి అధిక మొత్తంలో బిల్లులు పెట్టడం వెనక భారీ మొత్తంలో అవినీతి ఉందని వెంటనే స్పందించి విజిలెన్స్ అధికారులతో విచారణకు ఆదేశాలు జారీచేయలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకులు కొత్తగొల్ల శంకర్, తీన్మార్ మల్లన్న సంఘం జిల్లా ప్రెసిడెంట్ విజయ్ యాదవ్, బీజేవైఎం టౌన్ ప్రెసిడెంట్ రవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు రమేష్, బీసీ సంఘం నాయకులు గౌనికాడి యాదయ్య, సతీష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని పాలెం గ్రామంలో సోమవారం బాలికపట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. ఎస్సై వివరాల ప్రకారం గుడ్ల నర్వకు చెందిన వ్యక్తి పాలెం గ్రామంలో బాలికను చేయి పట్టి లాగడంతో పాటు అసభ్యకరంగా ప్రవర్తించడంతో గమనించిన స్థానికులు దేహశుద్ధిచేసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారి ఫిర్యాదు మేరకు వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

నవతెలంగాణ- బిజినేపల్లి

అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు. మండలంలోని లట్టుపల్లి గ్రామం నుంచి ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను బీట్ కానిస్టేబుల్ ఆపి అనుమతి పత్రాలు చూపించమనగా డ్రైవర్ వద్ద అనుమతి పత్రాలు లేక పోవడంతో ఇసుక ట్రాక్టర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ డ్రైవర్ డ్రైవర్ రమేష్ నాయక్ , ఓనర్ అంజమ్మ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | ఆగస్టు 13 2024 | www.navatelangana.com

ప్రతి ఎకరాకు సాగునీరందించడమే కాంగ్రెస్ లక్ష్యం: ఎమ్మెల్యే



నవతెలంగాణ-బల్మూరు

ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. బల్మూరు మండలం గట్టు తుమ్మెన్ గేట్ వద్ద రామన్పాడు పంప్ హౌస్ నుంచి సాగులేటి మోటార్లను అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ప్రారంభించారు. చెన్నారం, రామాజిపల్లి, వీరం రామాజిపల్లి , కొండనాగుల గ్రామాల రైతులకు సాగునీరు..కోసమై.. రామ న్పాడు పంప్ హౌస్ నుండి సాగునీటి మోటార్లను ఆన్‌చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అచ్చంపేట నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన యొక్క లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు మిషన్ భగీరథ అధికారులు డి ఈ హేమలత, డీటీ పరశురాం నాయక్, ఏయ్ మధు, బలరాం, బల్మూరు మండల అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ అరుణమ్మ, నాగర్ కర్నూల్ జిల్లా ఓ బి సి చైర్మన్ గిరివర్ధన్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీపతి రావు,సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షుడు మాశన్న పాల్గొన్నారు.

తపాలా పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నవతెలంగాణ- కందనూలు

తపాలా పథకాలు విస్తరించడం తోనే తపాలా శాఖ భవిష్యత్ ఉందన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక తపాలా పథకం అందించాలన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని తపాలా కార్యాలయం ఆవరణలో సోమవారం జిల్లా అధికారి సృజన్ నాయక్ అధ్యక్షతన గ్రామీణ తపాలా ఉద్యోగుల నాగర్ కర్నూల్ జిల్లా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా తపాలా పర్యవేక్షకులు భూమన్న మాట్లాడుతూ, తపాలా పథకాలు విస్తరించడం తోనే తపాలా శాఖ భవిష్యత్ ఉందన్నారు. ప్రతి కుటుంబానికి ఏదో ఒక తపాలా పథకం అందించాలన్నారు. కేవలం తక్కువ ప్రీమియం తోనే పదిలక్షల రూపాయల ప్రమాద భీమా అందిస్తున్నమన్నారు.కార్యక్రమంలో తపాలా బ్యాంకుమేనేజరు ప్రసాద్, మహ్మద్ ఖాన్, జగన్ గౌడ్, గ్రామీణ తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన,వ్యాసరచన పోటీలు

నవతెలంగాణ పెద్దకొత్తపల్లి



తెలంగాణ రాష్ట్ర గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల ట్రస్మా కొల్లాపూర్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్స వాన్ని పురస్కరించుకొని సోమ వారం కొల్లాపూర్, కోడేరు, పెంట్లవెల్లి మండలాలలో ప్రైవేట్ పాఠశాలలో చదువుతున్న 3వ తరగతి నుండి 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సోమవారం వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించామని ట్రస్మా గౌరవాధ్యక్షులు కారంచెడు రామానుజన్, పెద్దకొత్తపల్లి లిటిల్ బర్డ్స్ పాఠశాల కరస్పాండెంట్ ట్రస్మా తాలూకా అధ్యక్షులు బొగ్గులపల్లి రఘుపతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలో పాల్గొని గెలుపొందిన వారికి స్వాతంత్ర దినోత్సవ రోజు మొదటి, రెండవ ,మూడవ బహుమతులను అందజేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో శివకుమార్, వెంకటేష్ ,భగవాన్ గౌడ్, నహీం, ప్రహ్లాద్ తది తరులు పాల్గొన్నారు.

కేజీబీవీ విద్యార్థినీల ఆరోగ్యంపై అధికారులు దృష్టి సారించాలి: డీఈఓ



నవతెలంగాణ-కందనూలు

కేజీబీవీలోని విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించి అవసరమైన వైద్య సేవలు స్థానిక మెడికల్ ఆఫీసర్‌ల ద్వారా ఇప్పించాలని నాగర్ కర్నూల్ డీఈఓ గోవిందరాజులు అన్నారు. సోమ వారం డీఈఓ తన ఛాంబర్ లో కేజీబీ వీల ప్రత్యేక అధికారులతో విద్యా ర్థుల ఆరోగ్యం, భోజనం, విద్య బోధన, ఉపా ధ్యాయుల ఖాళీలు, విద్యాలయాల్లో మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ కేజీబీవీ విద్యాల యాలలోని విద్యార్థినులకు ఆరోగ్య విషయంలో తక్షణ వైద్య సేవలు కల్పిం చాలన్నారు. వైరల్ జ్వరాలు సోకిన వారిని ప్రత్యేక గదులలో ఉంచి వైద్యం అందిం చాలని కోరారు. నిత్యం ఏఎన్ఎంలు విద్యార్థుల ఆరోగ్యంపై పరిశీ లనలు, వైద్య సేవలు నిర్వహించే విధంగా ప్రత్యేక అధికారులు పర్య వేక్షించాలన్నారు. విద్యార్థులకు వేడి తాగునీరు, వేడి భోజనం మెనూ ప్రకారం అందిం చాలన్నారు. ఈ సమావేశంలో సమగ్ర శిక్ష అకౌంట్ అధికారి మధు సూదన్‌రెడ్డి, కేజీబీవీల పర్యవేక్షణ అధికారి శోభారాణి,సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్, కేజీబీవీ ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మేకల కాపరులుగా బడి పిల్లలు ?

నవతెలంగాణ-ఉప్పునుంతల



చదువు, ఆట,పాటలతో జీవితాన్ని సంతోషంగా జీవించవలసిన జీవితాన్ని కొందరు తల్లిదండ్రులు వృత్తికి ఆసరాగా పిల్లలును కార్మికులుగా చెయ్యడం దుర్భరమైన చర్యగా చెప్పవచ్చు అన్నట్లుగా..ఉప్పునుంతల మండలం పరిధిలోని తాడూర్ గ్రామంలో సోమ వారం బడిలో ఉండి విద్యను అభ్యసిస్తూ ఉండవలసిన బడి పిల్లలు ఉదయం 10 గంటలకు పొలం బాట పట్టారు. మేకల కాపరిగా ముగ్గురు బడివీడు పిల్లలు కార్మికులుగా మారుతున్నారు. నవ తెలంగాణ మేకల కాపరిగా కొనసాగుతున్న పిల్లలను పలకరించగా ఈరోజు మా నాన్న వ్యవసాయ పొలానికి రానందున మేము ఈ ఒక్కరోజే పొలానికి వెళ్తున్నా మన్నారు. బాల కార్మిక వ్యవస్థ రహితంగా గ్రామాలలో ప్రభుత్వ విద్య అధికారులు, పాలకులు స్పందించి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించి బడి పిల్లల ఎదుగుదల కొరకు బాటలు వేయాలని విద్యావంతులు, ప్రజలు కోరుతున్నారు.

నాడు ఇలా.. నేడు ఇలా

- ప్రమాదకరంగా ట్రాన్స్ ఫార్మర్లు
- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ-ఉప్పునుంతల

అధికారుల నిర్లక్ష్యం, పట్టింపులేని తనంతో కంచలేని ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ప్రమాదం పొంచి ఉన్నాయి. గ్రామాలల్లో ప్రజ అవసరాల నిమిత్తం విద్యుత్ అధికారులు ట్రాన్స్ ఫార్మర్లను, రైతుల పంట పొలాల వద్ద ఏర్పాటు చేశారు. కానీ వాటి చుట్టూ కంచె ఏర్పాటు చేయడంలో విఫలమయ్యారు అని ఆదివారం నవతెలంగాణ పత్రికలో ప్రచురించారు. ప్రత్యేక కథనానికి స్పందించిన మండల విద్యుత్ ఏఈ అధికారి అమర్ సింగ్ మండలం పరిధిలోని వెల్టూరు గ్రామంలో సోమవారం ఎస్సీ కాలనీలో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ల చుట్టుపక్కల ఏపుగా పెరిగిన చెత్తగడ్డి విద్యుత్‌సిబ్బందితో తొలగించినట్లు గ్రామస్తులు తెలిపారు.





కేరళ బాధితుల సహాయార్థం విరాళాల సేకరణ

నవతెలంగాణ -కల్వకుర్తి



కేరళ రాష్ట్రంలోని వాయనాడ్ ప్రాంతంలో ఇటీవల భారీ వరదల వల్ల సర్వం కోల్పోయిన బాధితులకు ఆర్థిక సహాయం అందించేందుకు పట్టణంలో సీఐటీయూ నాయకులు సోమవారం విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు మాట్లాడుతూ కేరళ బాధితులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాల్సిన అవసరం ఉందని అన్నారు. భారీ వరదల కారణంగా దాదాపు 420 మంది చనిపోయారని తెలిపారు. వేలాదిమంది శతకాత్రులుగా మారి ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మానవతా దృక్పథంతో కేరళ బాధితులకు ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. గతంలో ఎప్పుడూ లేని విధంగా ఈ ఏడాది భారీ వరదలతో ఊర్లకు ఊరే కనిపించకుండా పోయాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అశోక్, భీముడు, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను

వారం రోజుల్లో పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- జిల్లా అధికారులు వారంలో ఒక పాఠశాలను తనిఖీచేయాలి
- విద్యార్థులతో కలిసి భోజనం చేయాలి

నవ తెలంగాణ కందనూలు

ఫిర్యాదుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, జిల్లా స్థాయి అధికారులందరూ ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలను సందర్శించి, విద్యార్థులతో కలిసి కలిసి భోజనం చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి జిల్లా అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారంరోజుల్లో పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ హాస్టల్లో మూలిక వసతులను పర్యవేక్షించి విద్యార్థు లతో కలిసి భోజనం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సమావేశపు హాలులో సోమ వారం అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరి ంచారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ఆయా శాఖల అధికారులకు పంపిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో జరుగుతున్న ప్రజావాణి నుంచి కూడా జిల్లాకు సంబంధించిన దరఖాస్తులు 401 వచ్చినట్లు అందులో 394 దరఖాస్తులు ఇప్పటివరకు పరిష్కారంకాగా 7 దరఖాస్తులు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. జిల్లాస్థాయి ప్రజావాణి ద్వారా వివిధ శాఖలకు చెందిన 149 దరఖాస్తులకుగాను 52 పరిష్కారం కాగా 97 ప్రజావాణి దరఖాస్తులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రెవెన్యూ భూ సమస్యలకు సంబంధించి 213 దరఖాస్తులు రాగా



160 దరఖాస్తులను ఇప్పటివరకు పరిష్కరించగా ఇంకా 53 దరఖాస్తుల పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి అన్ని ' శాఖల అధికారులు వారి కార్యాలయ పరిధిలోప్రజావాణి దరఖాస్తుల సత్వర పరిష్కారానికి అన్ని శాఖల అధికారులు వారి కార్యాలయ పరిధిలో ప్రత్యేకంగా సమీక్షించి వాటిని సత్వరమే పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు. సమస్య పరిష్కారానికి అందచేసిన దరఖాస్తుదారుడికి సమస్య పరిష్కార స్వభావంపైలిఖితపూర్వకంగా సమాచారం అందించాలన్నారు. ప్రజావాణి కార్యక్రమం చాలా ముఖ్యమైనదని అన్ని శాఖల అధికారులు నిర్దేశిత సమయానికి హాజరు కావాలని తెలిపారు. రాష్ట్రస్థాయి ప్రజావాణి పెండింగ్ లో ఉన్న ఫిర్యాదులు రానున్న వారంలో పరిష్కరించాలని పెండింగ్ ఉంచొద్దని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా జిల్లాస్థాయి అధికారులందరూ వారానికోసారి పాఠశాలలను తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.నాగర్‌కర్నూల్ జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు,బీసీ,గిరిజన సంక్షేమ శాఖ,కేజీబీవీ,మైనార్టీ సంక్షేమ శాఖ, గురుకులాలు, మండల, జిల్లా పరిషత్ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, అర్బన్ రెసిడెన్షి యల్ పాఠశాలలను అధికారులందరూ వారంలో ఒకసారి తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న మౌలిక వసతులను పర్యవేక్షించాలన్నారు. అక్కడెక్కడైనా లోపాలుంటే వాటిని సరిదిద్దేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలల్లో నెలకొన్న పరిస్థితులను ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకుని, నివేదికలు తనకు అందజేయాలని సూచించారు. తనిఖీ సందర్భంలో అధికారులు వంట గదుల పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, సామగ్రి గది, తరగతి గదులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సలహాలు, సూచనలు అందజేయాలన్నారు. కిచెన్, డార్మెటరీ, స్టోర్ రూమ్, టాయిలెట్స్ వద్ద ఏదైనా సమస్యలు ఉంటే పరిశీలనా నివేదికలతో ప్రతి సోమవారం ప్రజావాణిలో అధికారులు తన దృష్టికి తీసుకొస్తే వాటికి కావలసిన వసతులను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుందామని కలెక్టర్ తెలిపారు. స్టోర్‌రూంలో నిల్వఉన్న బియ్యం, పప్పు దినుసులు, వంట నూనె మిగత సరుకుల నాణ్యతను అధికారులు తప్పనిసరిగా పరిశీలించాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులు, అందిస్తున్న వైద్య సేవల గురించి అధికారులు తప్పనిసరిగా ఆరా తీయాలని సూచనలు జారీచేశారు. అధికారులందరికీ పాఠశాలల జాబితాను నేటి సాయంత్రం లోగా అందజేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కే సీతారామారావు,పీడీ డీఆర్డీఏ చిన్న ఓబులేసు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పాల బిల్లులు చెల్లించాలని డైరీ పాల రైతులు ఆందోళన

- పాలు పారబోసి నిరసన

నవతెలంగాణ-ఉప్పునుంతల

రెండు నెలలగా పాల బిల్లులు అందటం లేదని విజయ డైరీ పాల రైతులు కన్నెర్ర చేశారు. సోమ వారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని పోచమ్మ చౌరస్తాలో పాల రైతులు పాలక్యాన్ల తో రోడ్డుపై బైఠా యించి పాలు రోడ్డుపై పారబోసి నిరసన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా బిల్లులు రాక తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నామన్నారు. ఒక్కో రైతుకు వేల రూపాయలు పెండింగ్ బిల్లు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు డైరీలకు పాలు పోస్తే నెల నెల బిల్లులు చెల్లిస్తున్నారు. కానీ ప్రభుత్వ విజయ డైరీని నమ్ముకుని పాలుపోస్తే రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు. పాడి రైతులు నిత్యావసర సరుకులు లేక పాల బిల్లునే నమ్ముకుని కొన్ని కుటుంబాలు జీవనం కొన సాగిస్తున్నామన్నారు. అచ్చంపేట విజయ డైరీ మేనేజర్ ఇకనైనా స్పందించి పై అధికారులతో



మాట్లాడి రైతులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూడాలని కోరారు. లేదంటే వారం రోజుల తర్వాత అచ్చంపేట పాల సీతలీకరణ కేంద్రం ముట్టడించి, అంబేద్కర్ చౌరస్తాలో నియోజకవర్గానికి సంబంధిం చిన పాడి రైతుల అందరితో ధర్నాచేస్తామని హెచ్చరి ంచారు. కార్యక్ర మంలో సంతోష్ రెడ్డి, రామకృష్ణ, శివప్రసాద్, శివశంకర్, తోళ్ల లింగం, మహేష్, బింగి పర్వతాలు,ఎల్లయ్య, చిన్నజంగయ్య,శేఖర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పాల బిల్లులు చెల్లించాలని మేనేజర్ కు వినతి పత్రం

అచ్చంపేట :గత నాలుగు వారాలుగా పాల బిల్లులు రావడం లేదని పాడి రైతులు పాలశీ తలీ కరణ మేనేజర్ కృష్ణకు వినతి పత్రం ఇచ్చారు. నియోజకవర్గంలో 40 30 సొసైటీలు, 1000 మంది పాడి రైతులు రోజుకు 16,000 లీటర్ల పాలు పోతున్నారు. ప్రభుత్వ విబంధనల ప్రకారం 15రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించవలసి ఉంది. నాలుగు బిల్లులు సంబంధించి రూ. 2 కోట్ల పైగా బకాయిలు ఉన్నాయన్నారు. ఆందోళన చెంద వలసిన అవసరం లేదని మేనేజర్ కృష్ణ సూచి ంచారు.



తొలగించిన హాస్టల్ వర్కర్లను విధుల్లోకి తీసుకోవాలి : సీఐటీయూ

నవతెలంగాణ- కందనూలు

గత పది సంవత్సరాల నుండి పనిచేస్తున్న పెంట్లవెల్లి కస్తూర్బా గాంధీ హాస్టల్లో వర్కర్స్ ను తొలగించడం సరైనది కాదని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ , డీఈఓ. గోవిందు రాజులు కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి పనిచేస్తున్న పెంట్లవెల్లి కస్తూర్బా గాంధీ హాస్టల్లో వర్కర్స్ ను తొలగించడం సరైనది కాదన్నారు. పెంట్లవెల్లి కస్తూర్బా గాంధీ హాస్టల్లో టెండర్ల ద్వారా వేస్తున్న కాంట్రాక్టర్లు నాసి



రకం కర్బుజా బత్తాయి,పల్లిపట్టి, బిస్కెట్ ఉప్పు, పప్పు,కూరగాయలు క్యాబేజీ బెండకాయలు టమాటాలు, బీరకాయలు సొరకాయలు.పండ్లు గుడ్లు చికెన్, పాలు,బియ్యం నాణ్యతగా లేవని వాటర్ ప్రాబ్లం వలన విద్యార్థులకు అవస్థలు అయిందని తెలిపారు. హాస్టల్లో సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్య తీసుకోకుండా వర్కర్లపై తీసుకోవడం సరైనది కాదన్నారు.కాంట్రాక్టర్లు నాణ్యతగా నాణ్యతలేని వస్తువులు వేస్తే అవస్థలకు కారణం వర్కర్లకు సంబంధం లేదని తెలిపారు కొన్ని కారణాలవల్ల విద్యార్థులకు అవస్థలు కావడం వలన ఏడు మంది వర్కర్లను తొలగించడం సరైనది కాదని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కస్తూరిబా గాంధీ వర్కర్స్ వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలోకేవీపీ ఎస్ జిల్లా అధ్యక్షులు అంతటికాశన్న ,ఇంద్ర కృష్ణవేణి రాణి, రాధమ్మ అలివేల, గౌరమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

చెంచు మహిళా మశమ్మ సంఘటనలో పోలీసులు నిజాలు తేల్చాలి..!

- ప్రజాసంఘాల నాయకులు

నవతెలంగాణ-అచ్చంపేట

నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ తాలూకా లోని ముక్కిడి గుండం గ్రామంలో ఆదివాసీ చెంచు మహిళ తిరుగుడు మశమ్మ అను మానాస్పదంగా వొళ్ళంతా కాలిన సంఘటనలో జిల్లా పోలీసులు విచారణ జరిపి,నిజ,నిజాలు తేల్చాలని కుల నిర్మూలనా పోరాట సమితి జిల్లా కన్వీనర్ ముద్దు నూరి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమ వారం అమ్రాబాద్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లా డారు.. ముక్కిడిగుండం గ్రామంలో గత పది రోజుల క్రితం ఆదివాసీ చెంచు మహిళ తిరుగుడు మశమ్మ వొళ్ళంతా కాలిపోయి, ప్రస్తుతం జిల్లా ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతుందన్నారు.ఈ విషయం తెలుసుకుని జిల్లా కో కన్వీనర్ మంతటి పర్వతాలు, పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జక్క బాలయ్య, జిల్లా కోశాధికారి కృష్ణయ్య, సహాయ కార్యదర్శి కలకొండ రాములు, సభ్యులు వెంకటేష్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర కో కన్వీనర్ ఎడ్ల అంబయ్యలు కలిసి నిజనిర్ధారణ బృందంగా ఏర్పడి



బాధిత మహిళను, ఆమెబంధువులను, ముక్కిడి గుండం గ్రామస్తులను కలిసి వివరాలు సేకరించా మన్నారు. దీంతో ఎన్నో ఆసక్తికరమైన కొన్ని నిజాలు తెలిశాయన్నారు. గ్రామానికి చెందిన తిరుగుడు మశమ్మ అనే ఆదివాసి చెంచు మహిళను అదే గ్రామా నికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన కురుమగొల్ల వారు వెట్టిచాకిరి కింద జీతం కుదుర్చు కున్నారు.అదే విధంగా మశమ్మ పిల్లలను కూడా శివయ్య, సాయికృష్ణ,గొల్లబాబులు వెట్టిచాకిరి కింద పని చేయించుకుంటున్నారని తెలిపారు. మశమ్మ, తిరుగుడు వెంకటయ్య దంపతులకు 12 మంది సంతానం.వారిలో పౌష్టికాహారం లేక రక్తహీనతతో ముగ్గురు చనిపోయారన్నారు. గత ఆరు నెలల క్రితం భర్త వెంకటయ్య కూడా అను మానాస్పదంగా చనిపోయాడు. తన పెద్ద కొడుకు పెళ్లి చేసుకుని హైదరాబాదులో కూలీ పని చేసు కుంటూ జీవి స్తున్నాడు. మిగతా ఐదుగురు మైనర్లు ముక్కిడ గుండం గ్రామానికి చెందిన బీసీ సామాజిక వర్గానికి చెందిన శివయ్య, గొల్ల సాయికృష్ణ ,గొల్ల బాబుల దగ్గర వెట్టి చాకిరి చేస్తున్నారు.యజమానుల జొన్న చేను దగ్గర కావాలి కాస్తూ, చలిమంట కాపుతూ అలాగే నిద్రించడం వలన ఆ నిద్రమత్తులో నెగడు లోకి జారిపడి కాలిపోయిందని బాధితురాలు చెప్పిందని కానీ కాదమ్మా నిన్ను ఎవరో కాలపెట్టారు అంటకదా అని తెలుసుకోవడానికి ప్రయత్నం చేయగా మొఖం మార్చుకొని అటువైపు తిప్పిమౌనం వహించిం దన్నారు. బడులలో ఉండాల్సిన పిల్లలను, వెట్టిచాకిరి చేయించుకుంటూ నరకం చూపి స్తున్నా రని తెలిపారు. ఇప్పటికైనా మశమ్మ కాలిన సంఘటనలో మొత్తం క్షేత్ర స్థాయిలో విచారణ జరిపించి ,వెట్టిచాకిరి చేయించుకుంటున్న వారి పై ఎస్సీ ,ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద రైట్ టు ఎడ్యుకేషన్ యాక్ట్ కింద, వెట్టిచాకిరి చట్టం కింద నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు.

దేశ భవిష్యత్ ,అభివృద్ధి యువతపై ఉంది :డీఎస్పీ

అచ్చంపేట:దేశ భవిష్యత్, అభివృద్ధి యువతపై ఉందని డీఎస్పీ పిలుపునిచ్చారు. డివైఎఫ్ఐ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డ్రగ్స్, గంజాయి రహిత అవగాహన పోస్టరును ఆయన ఆవిష్క రించారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లా డుతూ దేశం వివిధ రంగాల్లో రాణించాలంటే యువత మేధస్సు, నైపుణ్యం అవసరం ఉంద న్నారు. యు వతను మత్తులో ముంచి చిత్తు చేసే గంజాయి,డ్రగ్స్ అక్రమ వినియోగానికి అడ్డుకట్ట వేయాలన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం కఠిన చట్టాలను అమలు చేస్తుం దన్నారు.యువత అక్రమ రవాణాను అడ్డుకోవాలనీ, ప్రజా-చైతన్య కార్యక్ర మాలు చేపట్టాలన్నారు. తల్లిదండ్రులు, విద్యా సంస్థలు,ప్రభుత్వాలు, సమాజం అందరూ కలిసి కట్టుగా పోరు సాగిస్తే మాదక ద్రవ్యాలు మహ మ్మారిని తరిమివేయడం సాధ్యం అవుతుందన్నారు.



కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్దం సైదులు, తాలుక అధ్యక్షులు అజయ్‌యాదవ్, కార్యదర్శి మహేష్,రాము, సురేష్ , ఎంఎస్ఎఫ్ ఉమ్మడిజిల్లా అధ్యక్షులు మహేష్, కార్తీక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్‌ఆవిర్భావ దినోత్సవం

నవ తెలంగాణ- కందనూలు

ఏఐఎస్ఎఫ్ నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బలముల ప్రేమ్ కుమార్ జెండాను ఆవిష్కరించారు. సీపీఐ నాగర్ కర్నూల్ జిల్లా ఆఫీస్ లక్ష్మావారి భవన్ లోనాగర్ కర్నూల్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మధుగాడు, బలుముల ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్ దేవ్, ఆజాద్ ల ఇంకా ఎందరో వీరుల ఆశయ సాధన కోసం బబ్బుద్దీన్‌బిబాసు, ప్రేమ్‌బినారాయణబిభార్గవ్ ల నాయకత్వాన 1936 ఆగస్టు12 న ఆవిర్భవించిందన్నారు.కార్యక్రమంలో జిల్లా ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు నరేష్, సహాయ కార్యదర్శి నితిన్, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులుజయరాంవర్మ, గణేష్, అరవింద్, వంశీ, శివరాం, బన్నీ పాల్గొన్నారు.

నేడు తిమ్మరాశిపల్లిలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్

కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలోని తిమ్మరాశి పల్లి గ్రామంలో నేడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు ఎంపీ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ తదితరులు హాజరవుతారని కౌన్సిలర్ రవీందర్ తెలిపారు. అభ్యుదయ వాదులు అంబేద్కర్ ఐడియాలజీ ఉన్న నాయకులు తదితరులు ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 11 గంటలకు అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

గర్భసంచి ఆపరేషన్ వికటించి మహిళకు కడుపునొప్పి..

నవతెలంగాణ -అచ్చంపేట



గర్భసంచి ఆపరేషన్ వికటించి మహిళకు కడుపునొప్పి వచ్చిన సంఘటన అచ్చంపేటలో చోటు చేసుకుంది. స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివ రాల ప్రకారం మండల పరిధిలోని బొమ్మని పెల్లి గ్రామానికి చెందిన లలిత అనే మహిళ వారం రోజుల క్రితం పట్టణం లోని బాలాజీ ప్రైవేట్ హాస్పిటల్ లో గర్భసంచి ఆపరేషన్ చేశారు.ఆపరేషన్ కుట్లు నుంచి రక్తం, చీము వస్తూ ..కడుపునొప్పి తీవ్రంగా రావడంతో సోమవారం మళ్లీ ఆసుపత్రికి తీసుకొచ్చారు. ఆపరేషన్ సక్రమంగా చేస్తే.. ఎందుకిలా జరుగుతుందని కుటుంబ సభ్యులు ఆసుపత్రి ముందు ఆందోళన చేశారు. కుటుంబ సభ్యుల పట్ల డాక్టర్ అవమానించే విధంగా మాట్లాడడం జరిగిందని బాదితులు ఆరోపించారు. ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న నిర్లక్ష్యంగా ఆపరేషన్ చేసిన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

పోలీస్ ప్రజావాణికి 10 ఫిర్యాదులు

నాగర్‌కర్నూల్‌రూరల్ : జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం ప్రజా వాణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి 10 మంది ఫిర్యాదుదారులు వచ్చారు. ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ స్వయంగా మాట్లాడి ఫిర్యాదుదారుల నుండి సమ స్యలను తెలుసుకున్నారు.భూమి పంచాయతీలు-8, భార్యాభర్తల పంచాయతీ-1, తగు న్యాయం గురించి-1, తదనంతరం సంబంధిత పోలీస్ అధికారులకు ఫిర్యాదుదారులసమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

కలెక్టర్ కు విద్యావాలంటీర్ల వినతి

నాగర్ కర్నూల్ రూరల్: తెలంగాణ విద్యా వాలంటీర్ల సంఘం తరపున సోమవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రంలో, 2017 నుండి 2020 వరకు వివిధ ప్రభుత్వ పాఠశాలలో రాష్ట్రవ్యాప్తంగా 12 వేల మంది విద్యా వాలంటీర్లుగా పనిచేశామని పేర్కొన్నారు. 2020 తర్వాత కరోనా ప్రభావంతో విద్యా వాలంటీర్ల నియామకం ఆపేశా న్నారు. 2024 డీఎస్సీ ద్వారా ఎంపికయ్యే ఉపాధ్యాయులు పాఠశాలలకు రావడం ఆలస్యం అవుతుందన్నారు. అంతవరకు విద్యా వాలంటీర్లను నియమిం చుకోవాలని విద్యాశాఖకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించడం జరిగిం దన్నారు.గతంలో విద్యా వాలంటీర్లుగా పనిచేసిన తాము మెరిట్ ఆధారంగా ఎంపికైన వారమన్నారు. మరలా తమకు ఈ విద్య సంవత్సరములో కూడా (విద్యా వాలంటీర్లుగా)పని చేయుటకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి పాఠశాలకు పంపాలని జిల్లా కలెక్టర్ ను కోరారు.

నూతన విద్యాధికారి గా భాస్కర్ రెడ్డి

తిమ్మాజీపేట : మండల నూతన విద్యాధికారిగా భాస్కర్‌రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు.గతంలో పనిచేసిన కె శ్రీనివాసులు రంగారెడ్డి జిల్లా కు బదిలీ కావడంతో ఖాళీగా ఏర్పడిన విద్య అధికారి స్థానానికి బిజినపల్లి విద్యాధి కారిగా పనిచేసిన భాస్కర్ రెడ్డి తిమ్మాజీపేట విద్యాధికారిగా బాధ్యతలు అప్ప గిస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో నూతనంగా వచ్చిన భాస్కర్ రెడ్డి విద్యాధికారిగా బాధ్యతలు చేపడుతూ ఎంపీడీవోకు రిపోర్ట్ చేశారు. నూతన అధికారిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్షులు, ఎండి నజీర్ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు రమేష్ నాయక్ ,బీసీటీయూ మండల ప్రధాన కార్యదర్శి ఎండి జహీరుద్దీన్,మండల నోడల్ అధికారి సత్యనారాయణ శెట్టిశాలువా పూల దండలతో సన్మానించారు.కార్యక్ర మంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, రామకృష్ణ రెడ్డి, అక్తర్‌అలీ, మనోహర్, శాంసన్, జయపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



విరాళాల సేకరణ

నవతెలంగాణ - నారాయణపేట

కేరళ రాష్ట్రంలోని వయనాడు జిల్లాలో వరదల్లో సర్వం కోల్పోయిన వారిని ఆదుకోవాలని, మీకు తోచిన సహాయం అందించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి గోపాల్ ప్రజలను కోరారు. సోమవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో వరద బాధితుల కోసం విరాళాలను సేకరించారు. మండల కేంద్రంలో రూ. 7,380లు సేకరించినట్లు తెలిపారు. ఇట్టి రూపాయలను తెలంగాణ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీకి పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా సేకరించిన విరాళాలను కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు జమ చేయడం జరుగుతుందని అన్నారు. వరదల కారణంగా వాయినాడు ప్రజలు ఆస్తులు అంతస్తులుతో పాటూ కుటుంబ సభ్యులను, ఆప్తులను పోగొట్టుకొని పుట్టెడు దుఃఖంలో ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో వారికి మానవత్వంతో మన మందరం అండగా ఉండాలని ఆర్థికంగా మనవంతు సహాయం అందిద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు జోషి, శివకుమార్, రామక్రిష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, పెద్దింటి అశోక్, నర్సిములు, కనకప్ప, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల వల్ల.. భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు

- ప్రనోపాధ్యాయురాలు నాగరత్నమ్మ

నవతెలంగాణ - మరికల్



మత్తు పదార్థాల వల్ల విద్యార్థులు తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దు అని ప్రనోపాధ్యాయురాలు నాగరత్నమ్మ అన్నారు. సోమవారం మరికల్ మండల కేంద్రంలో అధికారత కేంద్ర ఆర్థిక నిపుణుల ఆధ్వర్యంలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ కేంద్ర సామాజిక న్యాయం సాధికారత మంత్రి తావర్చంద్ గెహ్లాట్ 2021 జూన్ 26న మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా, నశాముక్త భారత కోసం వెబ్సైట్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రనోపాధ్యాయురాలు మాట్లాడారు. ఈ డ్రగ్స్ బారిన పడే వారిలో 10 నుంచి 17 సంవత్సరాల వారే ఎక్కువగా ఉన్నారన్నారు. వారి బంగారు భవిష్యత్తు నాశనం చేసే మత్తు పదార్థాల బారిన యువత పడకుండా ఉండేందుకు ఈ నశాముక్త భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయడం, చేయించడం జరిగిందన్నారు. మరికల్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవకుమార్ జిల్లా మహిళా సాధికారత కేంద్ర ఆర్థిక నిపుణులు విజయ్ కుమార్ విద్యార్థులు యువతీ, యువకులు తదితరులు పాల్గొన్నారు.

రెగ్యులర్ డాక్టర్లను నియమించాలి

- పీవైఎల్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శులు ప్రతాప్, సౌజన్య



నవ తెలంగాణ - మరికల్

ప్రభుత్వ ఆసుపత్రిలో రెగ్యులర్ డాక్టర్లను నియమించాలని పీవైఎల్ జిల్లా కార్యదర్శి ప్రతాప్, పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి సౌజన్యలు కోరారు. మరికల్ మండల కేంద్రంలో సోమవారం పీ వై ఎల్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరికల్ మండలం దినదినా అభివృద్ధి చెందుతున్న ప్రభుత్వ ఆసుపత్రికి రెగ్యులర్ డాక్టర్ లేకపోవడం చాలా బాధాకరం మని అన్నారు. మండలానికి 40 గ్రామాల ప్రజలు ప్రతినిత్యం వైద్యం కోసం వస్తుంటారని పేర్కొన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఆసుపత్రికి వెళ్తే అక్కడ ఒక డాక్టర్ కూడా ట్రీట్మెంట్ చేయడానికి లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యేలు స్పందించి మరికల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 30 పడకల ఆసుపత్రిగా మార్చి ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యసేవలు అందించాలన్నారు. అలాగే రెగ్యు లర్‌గా ఇద్దరు డ్యూటీ డాక్టర్లను నియమించడంతో పాటు పూర్తి స్థాయిలో స్టాఫ్ నియమించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడ్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్, పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు. సలీమ్, పీఓడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మి ,జిల్లా నాయకులు కార్యవర్గ సభ్యురాలు మాజీ (ఎంపీటీసీ). సునీత, పీవైఎల్ జిల్లా జిల్లా కార్యవర్గ సభ్యులు తిరుమలేష్ , శ్రీకాంత్, మున్నా పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

నవ తెలంగాణ - ఊట్కూర్



మండలంలోని అమీన్‌పూర్ గ్రామంలో మరెమ్మ అవ్వ విగ్రహాన్నీ ప్రతిష్ఠించి నేటికి సంవత్సరం పూర్తయిన శుభ సందర్భంగా మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు గవినోళ్ళ గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విగ్నేశ్వర్ రెడ్డి , సూర్య ప్రకాష్‌రెడ్డి, భీమ కవి, కృష్ణగౌడ్ లింగం, అంజప్ప, పగిడిమారి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అలీం తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూర్ తహసీల్దార్‌గా చింతా రవి



నవ తెలంగాణ - ఊట్కూర్

ఊట్కూర్ మండల నూతన తహసీల్దార్‌గా చింతా రవి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. గత వారం రోజుల క్రితం వచ్చిన తహసీల్దార్ కళ్యాణి బదిలీపై కలెక్టర్ రేట్ వెళ్లినట్లు సమాచారం. తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన చింత రవిని స్థానిక మాజీ సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి , మైనార్టీ నాయకులు జమీర్ అలీ, సమస్తపూర్ , ఓబులాపూర్ గ్రామస్తులు శాలువాతో సన్మానించారు.

రక్తదానం ..

నవ తెలంగాణ - ఊట్కూ ర్



మండల కేంద్రదానికి చెందిన వెంకటేశ్వర్ రెడ్డి సతీమణి రమాదేవి (గర్భిణీ) నారాయణపేట జిల్లా కేంద్రంలోని అక్షిత రెడ్డి హాస్పిటల్ లో చికిత్స నిమిత్తం చేరగా అక్కడి వైద్యులు బీ నెగిటివ్ రక్త దానం కావాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో కుటుంబసభ్యులు ఉట్కూర్ గ్రామానికి చెందిన శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చింతన్‌పల్లి శివప్రసాద్‌రెడ్డి కి సమాచారం అందించగా మండలంలోని తిప్రస్‌పల్లి గ్రామానికి చెందిన శక్తి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు కావలి నరసింహులుకు తెలుపగా బి. నెగిటివ్ రక్తం ఇస్తానని స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రభుత్వ ఆసుపత్రిలో రక్త దానం చేసినట్లు శక్తి ఫౌండేషన్ వ్యవస్థాపకులు చింతన్ పల్లి శివ ప్రసాద్ రెడ్డి తెలిపారు. రక్తదానం చేసిన శక్తి ఫౌండేషన్ సభ్యులకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజావాణి ఫిర్యాదులకు సత్వర పరిష్కారం : కలెక్టర్

నవ తెలంగాణ - నారాయణపేట



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసమే ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు వివిధ సమస్యలపై దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంట, వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. సోమవారం మొత్తం 15 దరఖాస్తులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, ఆర్డీఓ మధు మోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

- రాష్ట్ర హ్యాండ్లుం టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ

నవ తెలంగాణ - నారాయణపేట

భవన నిర్మాణ పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లుం టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం నారాయణపేట లోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లోని నిర్మాణంలో ఉన్న కామన్ ఫెసిలిటీ సెంటర్ హ్యాండ్లూమ్ భవనం పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు నెలల లోపు భవన నిర్మాణ పనులు పూర్తిచేసి హ్యాండ్లూమ్ సెంటర్ లో సేల్స్ ఎంపూరిమ్, హ్యాండ్లూమ్ museum రీసెర్చ్ డెవలప్మెంట్ సెంటర్, ట్రైనింగ్ సెంటర్, కామన్ ఫెసిలిటీ సెంటర్, ఫుడ్ కోర్ట్, అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ అప్పగిం చాలన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులతో ఇంటరాక్షన్ వారి వివరాలు, చేనేత పనులపై ఆరా తీశారు. నెలలో ఎన్ని చీరలు నేస్తారని చేనేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. నారాయణపేటలో చేనేత ఉత్పత్తులు పెరగాలని అందుకు ప్రత్యేకంగా భవన పనులు పూర్తిచేసి సేల్స్ ఎంపోరియం ఏర్పాటు చేస్తామన్నారు. చేనేత చీరలలోని డిజైన్లను కార్మికులను అడిగి తెలుసు కున్నారు. చేనేత పరిశ్రమలో నారాయణపేట ముందంజలో ఉందని, ఇంకా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్త పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, రతన్ కుమార్, కాప్రాస చారీ, కలిగిన రెడ్డి, దాసరి బాబు ఎ. డీ.చేనేత జౌలి శాఖ అధికారి పాల్గొన్నారు.





జిల్లాలో ఉన్ని పరిశ్రమ అభివృద్ధి చెందాలి..

నారాయణపేట జిల్లాలో ఉన్ని పరిశ్రమ మరింత అభివృద్ధి చెందాలని తెలంగాణ రాష్ట్ర హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజ రామయ్యర్ అన్నారు. సోమవారం నారాయణపేట జిల్లా కోస్గి మండల పరిధిలోని ఉన్ని పరిశ్రమిక సహకార సంఘంలోని కొన్ని మగ్గాలను పరిశీలించి కార్మికులతో మాట్లాడారు. ఉన్ని తయారు చేశాక వాటి అమ్మకాలు ఎక్కడ జరుపుతారని కార్మికులను అడిగారు. సరైన గిట్టుబాటు ధర లేదని కార్మికులు అధికారికి వివరించారు. గతంలో పాత సొసైటీలకు ఉన్న అప్పులను తహసీల్దార్ ఏడీ ఆధ్వర్యంలో వసూలు చేయాలని ఆదేశించారు. కార్మికులకు పావలా వడ్డీకి రుణాలు అందించాలని ఆదేశించారు. కార్మికులకు భూమి ఉంటే షెడ్డు ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు పంపాలని ఏడీని ఆదేశించారు. జిల్లాలో ఇంకా ఉన్ని మగ్గాలు అవసరం ఉన్నాయా అని అడిగారు. కార్మికులకు అవసరమయ్యే శిక్షణ ఇప్పిస్తామన్నారు. పోతిరెడ్డిపల్లిలో నాలుగు , హకీంపేటలో ఐదు మగ్గాలు ఉన్నాయని కార్మికులు అధికారికి తెలిపారు. ప్రతి నెల ఎంత ఉత్పత్తి జరుగుతుందని కార్మికులను అడిగారు. వుల్ మగ్గలు కావాలని కార్మికులు కోరారు. కార్మికులకు సహాయం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్, ట్రైనీ కలెక్టర్ గరిమ నరుల, మున్సిపల్ కమిషనర్ శశిధర్, తహసీల్దార్ బక్క శ్రీనివాస్, ఎంపీడీవో శ్రీధర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

- ఎస్పీ యోగేష్ గౌతమ్

నవ తెలంగాణ - నారాయణపేట



నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ ధ్యేయంగా ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ ట్రాఫిక్ పోలీసు సిబంది సంక్షేమంకోసం వారికి హెల్మెట్, చలువ కళ్లద్దాలు, షూస్, ట్రాఫిక్ రిఫ్లెక్షన్ జాకెట్స్, ట్రాఫిక్ బ్యటన్ లైట్, బాడీ కెమెరా, ట్రాఫిక్ కోన్స్ తదితర ట్రాఫిక్ వస్తూవులను పోలీసులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని, జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలని, ఆకతాయిలపై నిఘా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్న నేపథ్యంలో రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా జిల్లా పరిధిలో సెప్టెంబర్ 1 నుంచి స్పెషల్ డ్రైవ్స్ నిర్వహి స్తున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు కఠినం చేయడం జరుగుతుందని, జిల్లా పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు కారణం మద్యం సేవించి వాహనాలు నడపడం, మైనర్ డ్రైవింగ్ అని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడంతో విద్యార్థులు, మైనర్లు బైకులు నడుపుతూ వరుసగా ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు. ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని తల్లిదండ్రులకు వాహనాల యజమానులకు సూచించారు. ఏదైనా జరగరాని సంఘటన జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడాల్సి వస్తుందని, పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం తల్లిదండ్రులకు తీరని లోటు అని అన్నారు. మైనర్ డ్రైవింగ్ రోడ్డు ట్రాఫిక్ నిబంధనలపై అన్ని పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాస్‌లలో, షీ టీమ్స్, పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జిల్లా పరిధిలోని వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (డీఎఆర్) రియాజ్ హుల్ హక్, డీఎస్పీ ఎన్. లింగయ్య, ఆర్ఐ నరసింహ, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.



ప్రజా ఫిర్యాదులను పరిష్కరించాలి : ఎస్పీ

నవ తెలంగాణ - నారాయణపేట

ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్పీ ప్రజావాణి ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లా వ్యాప్తంగా 8 ఫిర్యాదులు వచ్చినట్లు ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. భూతగాదాలకు సంబంధించి 4 ఫిర్యాదులు, కుటుంబ గొడవలకు సంబంధించి 3 ఫిర్యాదులు, గ్రూపు తగాదాలకు సంబంధించినవి 1 ఫిర్యాదు వచ్చినట్లు తెలిపారు. వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్‌ల సీఐ , ఎస్ఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకోనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని తెలిపారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని అన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే.. బాలికల పాఠశాల తనిఖీ

మరికల్ : మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిథల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సరైన వసతులు లేక విద్యార్థినీలు ఇబ్బంది పడుతున్నారని విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు అదనపు కలెక్టర్‌కు వివరించారు. వర్షాకాలంలో భవనంలో విద్యార్థినులు నిద్రించడానికి కూడా ఇబ్బంది పడుతున్నామని, నీళ్లు విద్యార్థినీల గదిలోకి ప్రవేశిస్తుండటం, ఉదయం తరగతిగదిగా .. రాత్రి వేళల్లో నిద్రిం చడానికి ఒకే గదిని ఉపయోగిస్తున్నట్లు పేర్కొన్నారు. వర్షం పడినప్పుడు గోడలో నుంచి నీళ్లు తరగతి గదిలోకి ప్రవేశిస్తున్నాయని, బా త్రూమ్స్ కూడా సరిపోవని, విద్యార్థులు విద్యార్థినీలు ఉన్నటువంటి డార్మెటీస్ కి డోర్స్ కూడా లేవని, ప్రస్తుతం ఇప్పుడున్న ఈ భవనంలో ఐదవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థినీల సంఖ్య 450, ప్రస్తుతం విద్యార్థులు నివసిస్తున్న భవనం సరిపోవట్లేదన్నారు. అన్నీ వసతులు ఉన్న భవనంలోకి తమ పిల్లలను మార్చాలని తల్లిదండ్రులు అదనపు కలెక్టర్‌కు విన్నవించారు.



రాజీవ్‌గాంధీ సద్భావన జ్యోతి యాత్రకు ఘన స్వాగతం

నవ తెలంగాణ - నారాయణపేట

దేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 80వ జయంతిని పురస్కరించుకొని దేశవ్యాప్తంగా ఈ నెల 9తేది నుంచి 20 వతేది వరకు చేపట్టిన రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర సోమవారం నారాయణపేట జిల్లాకు చేరుకుంది. మక్తల్ నియోజకవర్గంలోని కర్ణాటక బార్డర్ నుంచి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ప్రారంభమైన జ్యోతి యాత్ర నారాయణపేట జిల్లా కేంద్రానికి చేరుకుంది. ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి , మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డిలు సింగారం గేట్ వద్ద జ్యోతి యాత్రకు స్వాగతం పలికి జ్యోతిని అందుకున్నారు. అనంతరం పట్టణ పురవిధుల గుండా కర్ణాటక బార్డర్ లోని జలాల్‌పూర్ వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి భారీ సైకిల్ మోటార్లతో రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర నిర్వహించి మళ్ళీ కర్ణాటక రాష్ట్రానికి జ్యోతి యాత్రను సాగనంపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణిక రెడ్డి, ,మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి లు మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాన్ని దేశానికి పరిచయం చేసిన మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ చిరస్మర నీయులని అన్నారు. ఈసందర్భంగా రాజీవ్ గాంధీ సేవలను కొనియాడారు. దేశ వ్యాప్తంగా చేపట్టిన రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర ద్వారా దేశంలో తీవ్రవాదానికి వ్యతిరేకంగా, జాతి నిర్మాణం, దేశ ఐక్యత కోసం కాంగ్రెస్ పార్టీ యాత్ర ద్వారా గొప్ప సందేశాన్ని ప్రజలకు చేరవేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యాత్ర అధ్యక్షులు దోర్తై, వర్కింగ్ ప్రెసిడెంట్ సుజేంద్ర శెట్టి, కార్యదర్శి అయ్యర్, ఉపాధ్యక్షులు శ్రీనివాస్ అప్ప, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, డీసీసీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్, సీనియర్ నాయకులు బండి వేణుగోపాల్, సంగంబండ గోపాల్ రెడ్డి, ఎండీ గౌస్, మోహన్ రెడ్డి, కోట్ల రవీందర్ రెడ్డి,వివిధ మండలాల పట్టణ అధ్యక్షులు, దామరగిద్ద పీఏసీఎస్ చైర్మన్ పుట్టి ఈదప్ప, శివారెడ్డి, ఎండీ సలీం, కావలి నరహరి, బాల్‌రెడ్డి, వీరన్న, విద్యాసాగర్గౌబల్డ్, జి.మహేష్, కౌన్సిలర్లు మహేష్, అమీరుద్దీన్, మహిమూద్ ఖురేషి,యూసుఫ్ తాజ్,జౌన్సల్ శుభాష్, దొడ్డి కథలప్ప (కార్తీక్), కుర్వ మనోజ్, గడ్డం వినోద్ , యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యూ.ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.


నారాయణపేటలో..


మరికల్‌లో..

నవ తెలంగాణ - ఊట్కూర్

రాజీవ్ గాంధీ సద్భావన జ్యోతి యాత్ర బైక్ ర్యాలీ మండలంలోని చిన్న పొర్ల , కొల్లూర్ , ఊట్కూర్ , తిప్రస్‌పల్లి గ్రామాల మీదుగా సింగారం చౌరస్తా వరకు బైక్ ర్యాలీ చేరుకుంది. ఊట్కూ ర్ చెక్ పోస్ట్ దగ్గర కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు వాకిటి శ్రీహరిని శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ కుమార్‌రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విగ్నేశ్వర్‌రెడ్డి , కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఎల్కోటి నారాయణరెడ్డి, ఎల్కోటి జనార్దన్ రెడ్డి , సూర్య ప్రకాశ్ రెడ్డి , దుర్గం శ్రీనివాస్ , జగదీష్ గౌడ్ , మోహన్ రెడ్డి , లింగం, అశోక్ కుమార్ , ఎల్కోటి లక్ష్మి కాంత్ రెడ్డి , నాగిరెడ్డి, మొహమ్మద్ హుస్సేన్(పొర్ల) , కాల్వల్ స్వామీ, పగిడి మారి అలీ మ్, నాసిర్ ఖాన్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు, ,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రం నుంచి రాజీవ్ గాంధీ జ్యోతి సద్భావన యాత్రకు సోమవారం ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి , మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి ఆదేశాల మేరకు.. మరికల్ మండలం నుంచి జిల్లా నాయకులు సూర్య మోహన్ రెడ్డి, ఆధ్వర్యంలో బయలుదేరారు. మరికల్ మండల పరిధిలోని వెంకటాపూర్ ,పూసలపాడు, రాకొండ, మరికల్, పెద్ద చింతకుంట, ఎల్లిగండ్ల ,పసుపుల, అప్పంపల్లి, పల్లె గడ్డ, ఇబ్రహీంపట్నం, పలు గ్రామాల నుంచి అధిక సంఖ్యలో బైక్ ర్యాలీతో బయలుదేరారు.


ఊట్కూర్‌లో..

అమ్మాయిలను వేధింపులకు.. గురిచేస్తే చర్యలు : షీ టీం పోలీసులు

నవ తెలంగాణ - నారాయణపేట



అమ్మాయిలను వేధింపులకు గురి చేస్తే చర్యలు తప్పవని షీ టీం పోలీసులు హెచ్చరించారు. సోమవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు షీటీం పోలీసులు మహిళలపై జరుగుతున్న వేధింపులు, మహిళా చట్టాల పైన, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, సెల్ఫోన్ వినియోగం వల్ల ఏర్పడే అనర్థాలు, సైబర్ నేరాలు, బాల్యవివాహాలు, మూఢ నమ్మకాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, అపరిచిత వ్యక్తుల నుంచి అప్రమత్తంగా ఉండాలని, ట్రాఫిక్ రూ ల్స్ , పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు బాలరాజు, సమీనా, చెన్నయ్య మాట్లాడుతూ నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలు, బాలికల రక్షణకై షీ టీం పోలీసులు నిరంతరం పనిచేస్తున్నారని విద్యార్థులను ఎవరైనా వేధింపులకు గురిచేసిన, అరెస్మెంట్ చేసిన లైంగికంగా వేధించిన వెంటనే షీ టీం పోలీ సుల సెల్ నంబర్ 8712670398 కి సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిలపై చర్యలు తీసుకుని కౌన్సెలింగ్ ఇవ్వడం లేదా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

ఎర్ర సత్యంకు ఘన నివాళి

నవతెలంగాణ - మరికల్ /ధన్వాడ

మరికల్ మండల కేంద్రంలో స్థానిక ఇందిరాగాంధీ చౌరస్తాలో జడ్చర్ల మాజీ శాసనసభ్యులు ఎర్ర సత్యం 29వ వర్ధంతి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ధన్వాడ మండల కేంద్రంలో స్వర్గీయ మరాఠీ సత్యనారాయణ (ఎర్ర సత్యం) మాజీ ఎమ్మెల్యే వర్ధంతిని నిర్వహించారు. స్థానిక బస్టాండ్ దగ్గర ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో నీరటి. నర్సిములు నాయుడు ముదిరాజ్ , గౌని శ్రీనివాసులు మాజీ ఎంపీటీసీ, చందా చిన్నబాల్ నరసింహులు, నీరటి రామచందర్ , నీరటి నారాయణ, జట్రం లక్ష్మయ్య గౌడ్ , నీరటి శివకుమార్, బాల్ చందర్, వడ్ల శాంతి కుమార్, బాలరాజ్, ఇప్పుడు పులి మామిడి రాములు , హుషేనప్ప, టప్ప వెంకటేష్, నీరటి ఆంజనేయులు, అఖిలపక్ష నాయకులతో పాటు, ముదిరాజ్ సంఘం నాయకులు, యువకులు పాల్గొన్నారు.

హర్ ఘర్ తిరంగా ర్యాలీ

నవ తెలంగాణ - మరికల్

మండల కేంద్రంలో పీస్ఏంజిల్స్ హైస్కూల్ ఆధ్వర్యంలో సోమవారం హర్ ఘూర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. భారత్ మాతాకీ జై, జై కిసాన్ జై జవాన్ అంటూ పీస్ ఏంజిల్స్ హై స్కూల్ నుంచి ఇందిరా గాంధీ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ కే మల్లేష్, డైరెక్టర్ కే తిరుపతి, ప్రిన్సిపాల్ రఘు జీవన్, ఉపాధ్యా యులు శివప్రసాద్, బీ. తిరుపతయ్య, సంధ్య, రైమతి, రాణి, బృందం విద్యా ర్థులు, యువక మండలి అధ్యక్షులు రవి కిరణ్, కుసూరు రవికుమార్ పాల్గొన్నారు .

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జోగులాంబ-గద్వాల
మంగళవారం ఆగస్టు 13, 2024 www.navatelangana.com

విరాళాల సేకరణ : ఎస్‌ఎఫ్‌ఐ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కేరళ రాష్ట్రంలోని వయనాడు జిల్లాలో విరిగిపడిన కొండ చర్యలు వరదల వల్ల నష్టపోయిన కేరళ విద్యార్థి లోకానికి ప్రజానీకానికి అండగా భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో పట్టణంలోని పలు విద్యాసంస్థల విద్యార్థుల నుంచి విరాళాలను సేకరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కో కన్వీనర్ కిరణ్ మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో ప్రకృతి విపత్తు కారణంగా 400 మందికి పైగా మృతి చెందారని, అందులో విద్యార్థులు కూడా ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక పాఠశాలలు, కళాశాలలు, విద్యా సంస్థలు వరదలలో కొట్టుక పోయాయన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే సేవ భావాన్ని అలవర్చుకొని కష్టాల్లో ఉన్న సాటి మనుషులకు సహాయం అందించే సుగుణాన్ని పెంపొందికోవాలన్నారు. విద్యారంగంలో అగ్రగామిగా ఉన్న కేరళ ప్రభుత్వానికి అక్కడ విద్యాసంస్థల పునర్నిర్మాణానికి విద్యార్థులుగా తమవంతు సహాయం చేయాలని కోరారు. విద్యార్థులుగా మనం పంపే ప్రతి రూపాయి అక్కడి పేద విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆపద సమయంలో కేరళ విద్యార్థులకు అండగా విద్యార్థుల నుంచి స్వచ్ఛంద విరాళాలను స్వీకరి స్తున్నామని తెలిపారు. మొత్తం రూ.14,782 విరాళాలు విద్యార్థులు అందజేశారని, అత్యధికంగా బెటర్ లైఫ్ మోడల్ స్కూల్ విద్యార్థులు రూ.3,771లు, కాకతీయ పాఠశాల విద్యార్థులు రూ.3 వేలు అందజేశారని పేర్కొన్నారు. ఈ నగదు మొత్తాన్ని కేరళ రాష్ట్రంలోని విద్యార్థి ప్రభుత్వానికి పంపుతామన్నారు. స్వచ్ఛందంగా స్పందించి విరాళాలు అందించిన విద్యార్థులు, యాజమాన్యాలకు జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలి పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు రాకేష్,దామోదర్, వినోద్ కుమార్, శివకుమార్, రూపేష్ , సలీం పాల్గొన్నారు.

మట్టి తరలింపును ఆపాలని ..

కలెక్టర్‌కు వినతి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులంబ గద్వాల జిల్లా అయిజ మండలం బింగిదొడ్డి గ్రామ శివారు లోని చెరువు మట్టి అక్రమ తరలింపును అడ్డుకోవాలని అయిజ మండల నాయకులు సోమవారం కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలాచారి,ఆర్డీఎస్ మాజీ నీటి సంఘం అధ్యక్షులు కనగల సీతారామ రెడ్డి, అయిజ పట్టణ అధ్యక్షులు, అడ్వకేట్ మధు కుమార్ ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ షేక్షావలి ఆచారి, మత్స్య సహకారసంఘం అధ్యక్షుడు దరిశెల్లి మా ట్లాడుతూ.. గత రెండు సంవత్సరాలుగా భారత్ మాల సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు ఎలాంటి అనుమతులు పొందకుండా బింగిదొడ్డి చెరువు నుంచి ఒండ్రు మట్టిని తొలగించి 50 అడుగుల లోతుల్లో మొరం తవ్వి సిక్స్‌లైన్ కు తరలి స్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత ఇరిగేషన్, మైనింగ్ అధికా రులను సంప్రదిస్తే ఎలాంటి అనుమతులు తమ నుంచి పొందలేదని అధి కారులు చెప్పారని తెలిపారు. 1984 నుంచి ఈ చెరువులో అయిజ పట్టణానికి చెందిన మత్స్యకారులు చేప పిల్లలను వదిలి వాటిని పెంచి చిరు వ్యాపారంతో కుటుం బాలను నడుపుకునేవారని, ఇవాళ సిక్స్ లైన్ కాంట్రాక్టర్లు 50 అడుగుల లోతు మట్టిని తీయడంతో చేపలను వదిలే అవకాశం లేక దాదాపు 500 కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ కాకతీయ చట్టం కింద మూడు అడుగుల లోతు కంటే ఎక్కువ తీయకూడని అవకాశం ఉంటదని, కానీ దాదాపు 50 అడుగుల లోతుల్లో మట్టిని తీసి అక్రమ చర్యలకు పాల్పడుతున్నారని, భారత్ మాల కాంట్రాక్టర్లపై విరుచుకుపడ్డారు.లక్షల మెట్రిక్ టన్నుల మట్టిని అక్రమంగా తరలించరని, అలాగే వడ్డేపల్లి మండలం తనగల గట్టు విషయంలోనూ తక్కువ అనుమతి తీసుకొని వేల టన్నుల మెట్రిక్ టన్నుల మట్టిని తరలించి అక్రమాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలకు పాల్పడిన కాంట్రాక్టర్లపై అధికారులు చర్యలు చేపట్టి రోడ్డున పడ్డ 500 మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో ఆర్డీఎస్ మాజీ చైర్మన్ తనగల సీతారామరెడ్డి , అయిజ పట్టణ అధ్య క్షులు మాస్టర్ మధుకుమార్, మత్స్యకార సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జూరాల గేట్లు మూసివేత

నవ తెలంగాణ - ధరూర్

జోగులాంబ గద్వాల జిల్లాలోని సోమవారం ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు గేట్లను మూసి వేసినట్లు అధికారులు తెలిపారు. వరదనీరు తగ్గడంతో జూరాల ప్రాజెక్టుకు గేట్లు మూసి కాల్వకు మాత్రమే నీటిని వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు. గో ప్రాంతం నుంచి 20వేల నీరు జూరాలలో నీటిమట్టం 318.516 నీట°మట్టం ఉండగా నెట్టంపాడుకు 750 కోయిల సాగర్ 630 ఎడమ కాలువకు 820 కుడి కాలువకు 717 జూరాల మొత్తం మీద కాలువలకు 2985 క్యూసెకదిరున దిగువకు వదులుతున్నట్లు అధికారులు తెలిపారు.

ఏజీపీగా న్యాయవాది ఏ. మధు



అలంపూర్ : అలంపూర్ జూనియర్ సివిల్ కోర్టులో ఏజీపీ (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్)గా న్యాయవాది ఏ.మధు నియమి తులయ్యారు. ఇందుకు సంబంధించిన నియామక పత్రాన్ని జోగు లాంబ గద్వాల జిల్లా కలెక్టర్ సంతోష్ న్యాయవాది మధుకు అంద జేశారు. తనకు సముచిత స్థానం కల్పించినందుకు గాను కాంగ్రెస్ ప్రభు త్వానికి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్‌కు న్యాయవాది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇస్మాయిల్, రమణ పాల్గొన్నారు.

మృత దేహానికి నివాళి

నవ తెలంగాణ - గట్టు

కేటీదొడ్డి మండల కేంద్రానికి చెందిన నాగప్ప అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆయన స్వగృహం చేరుకుని ఆయన పార్థీవ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంబడి మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, నాయకులు ఉరుకుందు, హనుమంతు, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్, వీరేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మత్తు రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

• ప్రిన్సిపాల్ డా చవ్వా వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

స్థానిక నది అగ్రహారం పీజీ సెంటర్ గద్వాలలో మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం నషా ముక్త్ భారత్ అభియాన్ కింద ఐక్యమై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చవ్వా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణం కోసం అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమాజ నిర్మాణంలో యువత పాత్ర కీలకమనీ, అటువంటి వారు మాదకద్రవ్యాలకు బానిసలైతే ఆరోగ్యం, ఆర్థికంగా నష్టం వాటిల్లి తుందన్నారు. మత్తుకు బానిస కాకుండ పదిలమైన జీవితాన్ని గడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ మంగళగిరి శ్రీనివాసులు, డాక్టర్ గోపీనాథ్ రాథోడ్, మహమ్మద్ రఫీ, మరియు విద్యార్థులు , అధ్యాపకేతర ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య వేడుకలకు ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై ఆయా శాఖల వారీగా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వేడుకలు నిర్వహించనున్నందున అందుకనుగుణంగా వేదిక, సీటింగ్ ఏర్పాట్లను పక్కాగా చేసుకోవాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ చికిత్స అందించేలా వైద్య బృందాన్ని వేడుక స్థలి వద్ద అందుబాటులో ఉంచాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా వేడుకలు సజావుగా జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, వ్యవసాయ, స్త్రీ శిశు సంక్షేమం, తదితర శాఖల పని తీరును చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రొటోకాల్‌ను అనుసరిస్తూ అతిథులకు ఆహ్వానాలు పంపాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, వేడుకలు విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. జాతీయ భావన పెంపొందేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉత్తమ ఉద్యోగుల ఎంపిక కోసం శాఖల వారీగా ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగ్‌రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాస రావు, ఆర్డీఓ రామచందర్, అడిషనల్ ఎస్పీ గుణశేఖర్, ఏ ఓ వీరభద్రప్ప, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.





ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి..

ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐ డీ ఓ సీ సమావేశం హాల్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని వివిధ సమస్యలపై వచ్చిన ప్రజా ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో సోమవారం మొత్తం 35 ఫిర్యాదులు అందాయని, వచ్చిన దరకాస్తులను పెండింగ్ ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు ,ఆర్ డీ ఓ రామ్‌చందర్ , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు : ఎమ్మెల్యే



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలను సందర్శించి ప్రార్థన సమయంలో విద్యార్థులతో కలిసి ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రార్థన సమయంలో జాతీయ గీతం తో పాటుగా విద్యార్థులు పేపర్ చదవడం జనరల్ నాలెడ్జ్ కోషన్స్ అడగడం చాలా సంతోషంగా ఉందన్నారు. దీంతో విద్యార్థులలో జ్ఞానం పెరుగుతుందని, ప్రతి విషయం కూడా విద్యార్థులకు తెలిసే అవకాశం ఉంటుందని తెలిపారు. నేను కూడా గద్వాల ప్రాంతవాసిని నా చిన్నప్పటి నుంచి గద్వాలలో నా విద్యాభ్యాసం పూర్తి చే యడం జరిగిందన్నారు. గతంలో గద్వాల ప్రాంతం అంటే అక్షరాస్యతలో వెనుకబడి ఉన్న ప్రాంతమని, ఆసియా ఖండంలోని గట్టు మండలం చిట్టచివరిగా ఉండేదని, చిన్న చూపులు చూసే వారని, నేను ఎమ్మెల్యేగా గెలుపొందిన ప్పటినుంచి మొదటి ప్రాధాన్యత విద్యారంగానికి ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యారంగం అభివృద్ధి చెందాలని, గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులు కూడా ఉన్నతస్థాయి ఉన్నత స్థాయి చదువులు చదువుకోవాలనే సంకల్పంతో గద్వాల నియోజక వర్గంలో గురుకుల పాఠశాలలు, కళాశాలలు డిగ్రీ కళాశాలలో నర్సింగ్ కాలేజీ త్వరలో మెడికల్ కాలేజీ కూడా ప్రారంభం కాబోతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతంలోని పేద విద్యార్థులు దూరప్రాంతాలకు వెళ్లే పరిస్థితి లేకుండా గద్వాల లోనే విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకొని భవిష్యత్తులో ప్రభుత్వ రంగంలో ఉద్యోగం సాధించి ఉన్నత స్థాయికి ఎదగాలని, తల్లిదండ్రులు, గురువులు, గ్రామానికి , గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా కృషి చేయాలని ఆకాంక్షించారు. త్వరలోనే పాఠశాలల అభివృద్ధికి తన వంతు కృషిచేసి ప్రభుత్వ పాఠశాలలు కూడా ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలుగా తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తానన్నారు. అంతకుముందు ప్రధానోపా ధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారంతో ఈ గ్రౌండ్ ను పాఠశాలకు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎమ్మెల్యే సహకారంతో గతంలో పాఠశాలకు టేబుల్స్, పుస్తకాలు అందించినట్లు తెలిపారు. ఇటీవల ఎమ్మెల్యే ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులతో సమా వేశం నిర్వహించిన సమావేశంలో పాఠశాల అభివృ ద్ధికి గేల్ సంస్థ ద్వారా ప్రత్యేక పాఠశాల అభివృద్ధి చేసే విధంగా విద్యారంగంలో గద్వాల ప్రాంతం మొ దటి స్థానంలో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించినట్లు తెలిపారు.కోటి రూపాయలతో పాఠశాల అభివృద్ధి పూర్తవు తుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. త్వరలో పాఠశాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ జెడ్పీటీసీ రాజశేఖర్, నాయకులు చంద్రశేఖర్, వీరేష్, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్యం కోసం పోరాడిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

• ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ప్రభుత్వ బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాల్లో సోమవారం ఏఐఎస్ఎఫ్ జెండాను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కృష్ణ, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం రాకపూర్వమే దేశంలోనే మొట్టమొదటి విద్యార్థి సంఘంగా ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నో మహానగరంలో భగత్ సింగ్, రాజ్ గుర్, సుఖ్‌దేవ్, ఆజాద్‌ల ఇంకా ఎందరో వీరుల ఆశయాల సాధన కోసం 1936 ఆగస్టు12 న ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. స్వాతంత్ర్యం మా జన్మ హక్కు అంటూ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొన్న మొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని, అలాగే సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని విద్యార్థులందరినీ ఏకం చేసి ఉద్యమాలు చేస్తూ జాతి స్థాయిలో నిలిచిన సంఘం ఏఐఎస్ఎఫ అన్నారు.బ్రిటిష్ సామ్రాజ్యవాదుల బానిసచేర నుంచి మాతృభూమి విముక్తికి సాగిన వీరోచిత స్వాతంత్ర్య ఉద్యమంలో పొత్తిళ్లలోనే పిడికిళ్ల బిగించి భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, భరతమాత బానిస సంకెళ్ల నుంచి విముక్తి కావాలని, ఎందరో విద్యార్థుల విప్లవ కిషోరుల బలిదానం చేసిన ఘనమైన చరిత్ర కలిగిన దేశంలోనే ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అన్నారు. పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్యానంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యా విధానం అమలుకు నిరంతరం పోరాటాలు సాగిస్తూ 87 సంవత్సరాలుగా విద్యార్థుల శ్రేయస్సుకు అశేష త్యాగాలు చేస్తూ ఆవిర్భావం నాటి నుంచి ఇప్పటివరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై హాస్టళ్లల్లోనే సమస్యలపై, విద్యారంగ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చదువుతూ పోరాడుతాం చదువుకై పోరాడుతాం అంటూ ఎన్నో ఉద్యమాలు చేసిందన్నారు.స్వాతంత్రం రావడానికి ముందు నుంచి విద్యార్థుల సమస్యలపై ఎన్నో ఉద్యమాలు చేసిన ఘనత ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘంకు దక్కిందని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు సరైన విద్య అందేలా చూడాలన్నారు. ప్రవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లోనీ దోపిడీకి అడ్డుకట్ట వేయాలన్నారు. జిల్లాలో ఉన్న స్కూల్ హాస్టల్స్, కాలేజీ హాస్టల్స్‌లో నాణ్యమైన భోజనం, తాగునీటి సౌక ర్యాలు, విద్యార్థులకు సరిపడ గదులను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో అంజి, , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న సినీ ప్రముఖులు

నవ తెలంగాణ

- అలంపూర్

అయిదవ శక్తిపీఠం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాలను సోమవారం సినీ నిర్మాత హరిశంకర్, యాంకర్ సుమ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు, ఆలయ నిర్వహణాధికారి సాదర స్వాగతం పలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆల యాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.





శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

• ఎస్పీ శ్రీనివాసరావు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

శాంతిభద్రతలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి, బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు పోలీసు శాఖ పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని ఎస్పీ టీ. శ్రీనివాసరావు అన్నారు. ప్రజావాణి నీ పురస్కరించుకొని సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఎస్పీ స్వీకరించారు. బాధితులతో నేరుగా మాట్లాడుతూ వారి సమస్యలను ఓపికగా విని ఫిర్యాదుల పరిష్కారానికి ఆయా పోలీసు స్టేషన్ల అధికారులతో మాట్లాడుతూ పోలీసు పరిధిలోని ప్రతి అంశాన్ని పరిష్క రించడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు ఇతరుల చేత ఎలాంటి వేధింపులకు గురైన వెంటనే డయల్ -100 లేదా పోలీస్ వారిని సంప్రదించాలని సూచించారు. సోమవారం వచ్చిన 13 ఫిర్యాదుల వివరాలు .. భూ వివాదాలకు సంబంధించి 04, గొడవలకు సంబంధించి 01 , ప్లాట్స్ కబ్జాకు సంభందించి -02 , భార్య భర్తల మధ్య గొడవకు సంబంధించి 01, చిట్టీ డబ్బులు ఇవ్వడం లేదనీ-01, సైబర్ క్రైమ్ కు సంబంధించి 01 , ఇతర అంశాలకు సంబంధించి 03 ఫిర్యాదులు అందాయని తెలిపారు.

పోలీస్ స్టేషన్ పరిసరాలను ..

పరిశుభ్రంగా ఉంచుకోవాలి : ఎస్పీ



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

పోలీస్ స్టేషన్ పరిసరాలను ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే డయల్ - 100 కాల్స్‌కు వెంటనే స్పందించాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని ఎస్పీ టీ. శ్రీనివాసరావు పట్టణ ఎస్సై కి సూచించారు. సోమవారం గద్వాల్ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి స్టేషన్ రికార్డ్స్ ను, స్టేషన్ పరిసరాలను,పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను తనిఖీ చేశారు. అందులో భాగంగా సిబ్బంది ప్రాపర్ యూనిఫామ్ మెంటేనేన్స్‌ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, ఆవరణలో వాహనాల పార్కింగ్ ప్రదేశాలు. రిసెప్షన్, స్టేషన్ రైటర్, టెక్ టీమ్, ఎస్ హెచ్ వో, మెన్ రెస్ట్ రూమ్ , లాక్ అప్ రూమ్‌ను పరిశీలించారు. టౌన్‌కు సంబంధించి సీసీ కెమెరాల పని తీరును పరిశీలించారు . స్టేషన్ లో రోజు వారీగా నిర్వహిస్తున్న జనరల్ డైరీ, బీట్ డ్యూటీ బుక్స్, సుపీరియర్ ఆఫీసర్స్ విసిటింగ్ బుక్స్ తదితర రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిసరాలను నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్టాఫ్ కు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకవచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లో ఎంత మంది సిబ్బంది ఉన్నారు, ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో పరిశీలించారు. పోలీస్ స్టేషన్ నుంచి రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నిర్వహిస్తున్నాయని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కడెక్కడ ఎన్ని బిట్స్ నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని, ప్రాపర్‌గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని ఆదేశించారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని అన్నారు. బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం గస్తీ నిర్వహించాలని , సిబ్బంది తమకు కేటాయించిన కాలనీలలో పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, తరచూ గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు, ఆన్లైన్ మోసాల పై , మూఢ నమ్మకాలు, బాల్య వివాహాల పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యలను పరిష్కరించాలని, ప్రజా ఫిర్యాదులలో ఎలాంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయణ, సీఐ బీమ్ కుమార్, ఎస్సై శ్రీనివాస్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.